# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 22-8-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక:18 పేజీలు: 4 వెల: రూ.1/-

# విషాదం నింపిన శ్రీశైలం విద్యుత్ ప్రమాదం

**ప్రమాదంలో మొత్తం 9మంది మృత్యువాత**
**9మంది మృతదేహాల తరలింపు**
**కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు**
**మృతుల్లో ఆరుగురు విద్యుత్ ఉద్యోగులు..**
**ఇద్దరు అమర్ రాజాబ్యాటరీ ఉద్యోగులు**
**ముమ్మరంగా కొనసాగిన సహాయక చర్యలు**
**టీవలే కరోనాను జయించిన ఏఈ సుందర్ నాయక్**
**ఘటనపై సిఐడి విచారణకు సిఎం కెసిఆర్ ఆదేశం**

హైదరాబాద్/నాగర్‌కర్నూల,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదంలో చిక్కుకున్న 9మంది మీాత్యువాత పడ్డారు. వీరంతా దట్టమైన పొగలకు, వేడికి ఊపిరాడక చనిపోయారని ప్రాథమికంగా తెలుస్తోంది. ప్రమాదం జరిగిప్పుడు లోపల చిక్కుకున్న వీరంతా మంటలను ఆర్పేందుకో..లేక పొగలను గుర్తించేందుకో లోపలే ఉండిపోయారని తెలుస్తోంది. అలాగే వీరంతా తప్పించుకునే ప్రయత్నంలో బయటకు రాలేక ఊపిరాడక మృతి చెందారని తెలుస్తోంది. దీంతో లోపలే ఉండిపోయిన మొత్తం తొమ్మిది మంది మరణించారు. వీరిలో అమర్రాజా బ్యాటరీస్‌కు చెందిన ఇద్దరు మెకానిక్‌లు ఉన్నారు. రెస్క్యూ టీం మొత్తం 9మంది మృత దేహాలను బయటకు తీసుకొచ్చారు.. ప్రమాద సమయంలో 19 మంది సిబ్బంది ఉండగా వారిలో 10 మంది సురక్షితంగా బయటపడ్డారు. లోపల చిక్కుకున్న తొమ్మిది మంది మృత్యువాత పడ్డారు. మొత్తంగా శ్రీశైలం పవర్ ప్లాంట్ ప్రమాదంలో 9 మంది మృతి చెందారు. మృతుల్లో డీఈఈ, ఆరుగురు ఏఈలు, ఇద్దరు అమరరాజ కంపెనీ ఉద్యోగులున్నట్లు గుర్తించారు. మృతదేహాలను జెన్‌కో ఆస్పత్రికి తరలించారు. కూర్చున్న చోటే ఏఈ వెంకట్రావు, అమరరాజ ఉద్యోగులు మృతి చెందారు. 20 రోజుల క్రితమే విధుల్లో ఏఈ వెంకట్రావు చేరారు. ప్రమాద సమయంలో చివరిసారిగా కుటుంబసభ్యులతో ఏఈ మోహన్ మాట్లాడినట్లు కుటంబసభ్యులు చెబుతున్నారు. నా చుట్టూ మంటలు వ్యాపించాయని, పదినిమిషాల్లో చనిపోవచ్చు..పిల్లలను జాగ్రత్తగా చూసుకోండని భార్యతో ఏఈ మోహన్ చెప్పారు. ఈ విషాయాలను కుటుంబసభ్యులు చెబుతూ కన్నీరుమున్నీరుగా విలపించారు. పవర్ హౌజ్ వద్దకుచేరుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వారిని ఓదార్చడం ఎవరితరం కాలేదు. ఈ ఘటనపై సిఐడి విచారణకు ఆదేశించిన ముఖ్యమంత్రి కెసిఆర్ మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు. వారి కుటుంబాలకు సానుభూతిని ప్రకటించారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి తొతుల సంఖ్య ఆరుగా గుర్తించారు. తొలుత రెస్క్యూ బృందం మూడో ఫ్లోర్‌లో ఏఈ సుందర్ నాయక్ (35) మృతదేహాన్ని గుర్తించింది. ఆ తర్వాత మోహన్‌తో పాటు మరో నలుగురి మృతదేహాలను గుర్తించింది. ఏఈ సుందర్‌తో పాటు మోహన్ మృత దేహాలను బయటకు తరలించారు. గల్లంతైన మరో ముగ్గురి కోసం గాలింపు చర్యలు కొనసాగించి వారు కూడా చనిపోయినట్లు గుర్తించారు. కాగా గురువారం రాత్రి 10.35 గంటలకు ఈ ప్రమాదం జరిగినట్లు జెన్‌కో సీఎండీ ప్రభాకర్ రావు తెలిపారు. ప్రమాద ఘటన గురించి సీం కేసీఆర్‌కు వివరించామని పేర్కొన్నారు కాగా, మృతుడు సుందర్ నాయక్‌ది సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం, జగన్ తండాగా తెలిసింది. అతనికి భార్య ప్రమీల ఇద్దరు కూతుళ్లు మనస్వి, నిహస్వి ఉన్నారు. నెల రోజుల క్రితం కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో సుందర్ నాయక్ సొంతూరుకు వచ్చి 15 రోజులు హోమ్ క్వారెంటైన్‌లో ఉండి కరోనాను జయించారు. గురువారం రాత్రి 9 గంటలకు శ్రీశైలం ఎడమ జల విద్యుత్ కేంద్రంలో విధులకు హాజరయ్యారు. అతని తండ్రి నాగేశ్వరరావు కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పనిచేశారు. ఇకపోతే విద్యుత్ కేంద్రంలో జరిగిన భారీ ప్రమాద సంఘటనలో చిక్కుకున్నవారిని కాపాడేందుకు ప్రయత్నాలు కొనసాగించినా ఫలితం లేకుండా పోయింది. లోపల దట్టమైన పొగ ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. చిక్కుకున్న ఉన్నవారిని కాపాడేందుకు అగ్నిమాపక సిబ్బందితో పాటులో పోలీసులు లోపలకు వెళ్లినా దట్టంగా పొగ ఉండటంతో మూడుసార్లు లోనికి వెళ్లి వెనక్కి రావడం జరిగింది. ఆక్సిజన్ పెట్టుకుని వెళ్లినా లోపలకి వెళ్లలేకపోతున్నారని మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లోపలికి వెళ్లే ప్రయత్నం చేస్తున్నారని, మరోవైపు సింగరేణి సిబ్బంది సాయం కోరినట్లు ఆయన చెప్పారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ జల విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదం ఘటనను ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుకు వివరించినట్లు జెన్‌కో సీఎండీ ప్రభాకార్‌రావు తెలిపారు. గురువారం రాత్రి 10.35 గంటలకు ప్రమాదం జరిగిందని, లోపలికి వెళ్లేందుకు వీలుకాలేదని ఆయన పేర్కొన్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి సంఘటన జరగలేదని, 1200 కేవీ ఐసోలేట్ చేసినట్లు సీఎండీ తెలిపారు. షాట్ సర్క్యూట్ కారణంగా విద్యుత్ తయారీ కేంద్రంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో దట్టంగా పొగలు అలుముకున్నాయి. దీంతో ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అయితే ప్రమాదం జరిగినప్పుడు 17 మంది ఉద్యోగులు విధుల్లో ఉండగా 8 మంది సొరంగం నుంచి బయటకు పరుగులు తీశారు. శ్రీశైలం పవర్ ప్లాంటులో జరిగిన ప్రమాదంపై ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సీఐడీ విచారణకు ఆదేశించారు. ఈ ప్రమాదానికి గల కారణాలు వెలికి తీయాలని, అందుకు దారి తీసిన పరిస్థితులు బయటకు రావాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీఐడీ అడిషనల్ డీజీపీ గోవింద్ సింగ్‌ను విచారణాధికారిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. శ్రీశైలంలోని జల విద్యుత్ కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాద సంఘటనపై మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపీలు మన్నె శ్రీనివాస్ రెడ్డి, పోతుగంటి రాములు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

### గవర్నర్ తీవ్ర దిగ్భ్రాంతి

శ్రీశైలం అగ్నిప్రమాద ఘటనపై గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రమాదస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని గవర్నర్ తెలిపారు. బాధితులు త్వరగా కోలుకోవాలని గవర్నర్ ఆకాంక్షించారు. పొగలు కమ్ముకోవడంతో ప్రమాదంలో 9 మంది సిబ్బంది చిక్కుకున్నారు.

### ఇదిలావుంటే మృతుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

1. డీఈ శ్రీనివాస్ గౌడ్(హైదరాబాద్)
2. ఏఈ వెంకట్‌రావు(పాల్వంచ)
3. ఏఈ మోహన్ కుమార్ (హైదరాబాద్)
4. ఏఈ ఉజ్మ ఫాతిమా(హైదరాబాద్)
5. ఏఈ సుందర్(సూర్యాపేట)
6. ప్లాంట్ అటెండెంట్ రాంబాబు (ఖమ్మం)
7. జూనియర్ ఎ÷-లాంట్ అటెండెంట్ కిరణ్(పాల్వంచ)
8. అమరన్ బ్యాటరీ కంపెనీ సిబ్బంది వినేష్ కుమార్(హైదరాబాద్)
9. అమరన్ బ్యాటరీ కంపెనీ సిబ్బంది మహేష్ కుమార్(హైదరాబాద్)

## యూపిలో విషాద ఘటన

### ఇల్లు కూలి తండ్రీ బిడ్డల మృతి

లక్నో,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): ఉత్తరాఖండ్‌లోని పిథోర్‌ఘర్ జిల్లాలోని బైసర్ గ్రామంలో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున ఇల్లు కుప్పకూలడంతో తండ్రీతో సహా ఇద్దరు పిల్లలు శిథిలాల కింద విగత జీవులుగా మారారు. మృతుడి భార్యకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న జిల్లా అధికారులు, పోలీసు బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికితీశారు. ఇల్లు ఒక్కసారిగా కుప్పకూల డానికి గల కారణాలు ఇంకా తెలియ రాలేదు. గత 15రోజులుగా పిథోర్‌ఘర్ జిల్యావ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. భారీ వర్షాలే ప్రమాదానికి కారణం కావచ్చని భావిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది.

## విషమంగానే ప్రణబ్ ఆరోగ్య పరిస్థితి

న్యూఢిల్లీ,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆరోగ్య పరిస్థితిలో మార్పు లేదని ఆర్మీ ఆస్పత్రి స్పష్టం చేసింది. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌కు సంబంధించి చికిత్స అందిస్తున్నామని ఆర్మీ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ప్రణబ్ ఆరోగ్య సూచీలు యాథాతథంగా ఉన్నాయని చెప్పారు. ప్రణబ్‌కు వెంటిలేటర్‌పైనే చికిత్స కొనసాగుతుంది. మెదడులో రక్తం గడ్డకట్టడంతో శస్త్ర చికిత్స చేసిన తరువాత ప్రణబ్ ముఖర్జీ పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. శస్త్రచికిత్సకు ముందు ప్రణబ్‌కు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయిన సంగతి తెలిసిందే. నిపుణుల వైద్య బృందం ప్రణబ్‌కు ప్రత్యేక చికిత్స అందజేస్తోంది. ఆగస్టు 10న ఆయనకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయిన విషయం తెలిసిందే.

.హైదరాబాద్ నగరంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలపై అధికారులతో సమీక్షించిన మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్,మహ్మూద్ అలీ

# లాలూ భద్రాతా సిబ్బందికి కోరానా

## వారి స్థానంలో కొత్తవారిని నియమించాలన్న వైద్యులు

రాంచీ,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్‌కు భద్రతగా ఉన్న 9 మంది సెక్యూరిటీ సిబ్బందికి కరోనా సోకింది. దానా కుంభకోణంలో జైలు శిక్ష అనుభవిస్తున్న ఆయన అనారోగ్య కారణాలతో రాంచీలోని రాజేంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) దవాఖానలో చికిత్స పొందుతున్నారు. కాగా అక్కడ లాలూకు భద్రతగా ఉన్న 9 మంది సిబ్బందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. లాలూకు చికిత్స చేస్తున్న రిమ్స్ వైద్యుడు ఉమేశ్ ప్రసాద్ శుక్రవారం ఈ విషయం తెలిపారు. దీంతో వారిని విధుల నుంచి రిలీవ్ చేసినట్లు ఆయన చెప్పారు. వారి స్థానంలో 9 మంది భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను రిమ్స్ కోరినట్లు ఉమేశ్ ప్రసాద్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో లాలూ ప్రసాద్ కు కూడా కరోనా పరీక్షలు నిర్వహించినట్లు సమాచారం. అయితే ఫలితం ఏమిటన్నది ఇంకా వెల్లడించలేదు. లాలు గత కొన్నేండ్లుగా అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.

## శ్రీశైలం ఘటనపై ఉత్తమ్ దిగ్భ్రాంతి

హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): శ్రీశైలం పవర్ ప్లాంట్‌లో ప్రమాదంపై పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై లోతైన విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాదానికి కారణాలను బయటపెట్టాలని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఉత్తమ్ కోరారు. శ్రీశైలం పవర్ ప్లాంట్ ప్రమాదంలో 9 మంది మృతి చెందారు. మృతుల్లో డీఈఈ, ఆరుగురు ఏఈలు, ఇద్దరు అమరరాజ కంపెనీ ఉద్యోగులున్నట్లు గుర్తించారు. ఆరుగురి మృతదేహాలు జెన్‌కో ఆస్పత్రికి తరలించారు. కూర్చున్న చోటే ఏఈ వెంకట్రావు, అమరరాజ ఉద్యోగులు మృతి చెందారు. 20 రోజుల క్రితమే విధుల్లో ఏఈ వెంకట్రావు చేరారు. ప్రమాద సమయంలో చివరిసారిగా కుటుంబసభ్యులతో ఏఈ మోహన్ మాట్లాడినట్లు కుటంబసభ్యులు చెబుతున్నారు. ఈ ఘటన తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఈ ప్రమాదం జరగడానికి గల కారణాలను వెలికి తీయాల్సి ఉందన్నారు.

## గణేశ్ ఉత్సవాల నిర్వహణ కుదరదు

### -మహారాష్ట్ర విషయంలో సుప్రీం వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): ఈ ఏడాది మహారాష్ట్రలో గణెశ్ ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహించేందుకు అనుమతి ఇవ్వలేమని సుప్రీంకోర్టు పేర్కొన్నది. ఉత్సవాల నిర్వహణ వేళ జనం భారీగా గుమ్మికూడే అవకాశాలు ఉన్నట్లు కోర్టు తెలిపింది.

కరోనా వైరస్ నేపథ్యంలో అటువంటి అనుమతి ఇవ్వలేమని చీఫ్ జస్టిస్ ఎస్ఏ బోబ్డే తెలిపారు. గణెశ్ చతుర్థి ఉత్సవాలు అంటేనే భారీ జనసమూహామని సీజే చెప్పారు. జన ప్రవాహాన్ని అదుపు చేయలేం కాబట్టి.. వినాయకుడి వేడుకలకు అనుమతి ఇవ్వలేమని కోర్టు చెప్పింది.

జైన ఆలయాలను తెరిచేందుకు అనుమతి ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారించిన కోర్టు ఈ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే మహారాష్ట్రలోని దాదర్, చెంబూర్, బైకులా జైన ఆలయాలను తెరిచేందుకు మాత్రం కోర్టు అనుమతి ఇచ్చింది.

పూర్తి నిబంధనల మధ్య ఆలయాలను తెరవాల్సి ఉంటుంది. గణెశ్ ఉత్సవాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వమే తుది నిర్ణయం తీసుకోవచ్చు అని కోర్టు వెల్లడించింది.

## నిర్లక్ష్యం వల్లనే శ్రీశైలం ప్రమాదం: నారాయణ

హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ వైఫల్యం వల్లే శ్రీశైలం పవర్‌హౌస్‌లో అగ్ని ప్రమాదం జరిగిందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపించారు. అధికారులపై ప్రభుత్వం నియంత్రణ కోల్పోయిందని విమర్శించారు. శ్రీశైలం అగ్నిప్రమాద బాధితులకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిద్రపోయే కేసీఆర్ పదవి నుంచి తప్పుకుని.. పనిచేసే కేటీఆర్‌కు సీఎం బాధ్యతలు అప్పచెప్పాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రులను పరిశీలించి వైద్య సిబ్బందికి భరోసా కల్పించడంలో కేసీఆర్ విఫలమయ్యారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాలనలో గవర్నర్ జోక్యాన్ని ఒప్పుకోమని ఏబీఎన్‌తో సీపీఐ నారాయణ అన్నారు.

# భాగ్యనగర్ ఐక్యతకు గణేశ్ ఉత్సవాలు ప్రతీక

**లడ్డూవేలం పాటలతో సమైక్యాతా గీతం**
**తొలిసారి శాలిబండ నుంచే ఉత్సవాలకు శ్రీకారం**

హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): గణెశ్ ఉత్సవాల పేరెత్తగానే మహారాష్ట్ర తరవాత హైదరాబాదే గుర్తుకు వస్తుంది. హైదరాబాద్‌లో ఈ ఉత్సవాలకు అంతటి ఘనత ఉంది. అయితే కరోనా మహమ్మారి కారణంగా ఈ యేడు ఉత్సవాలు బోసి పోనున్నాయి. అయినా చింతించాల్సిన అసవరం లేదు. ప్రజల ఆరోగయం ముందు ఉత్సావాలు ముఖ్యం కాదు. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. హైదరాబాద్‌లోని కొన్ని వినాయక మండపాలలో లంబోదరుడి లడ్డూ ప్రసాదాన్ని కొందరు ముస్లిం, క్రిష్టియన్లూ వేలంపాట ద్వారా దక్కించుకోవడం అందుకు తార్కాణం. అంతేకాదు, చార్మినార్ తదితర ప్రాంతాలలో గణపతి శోభాయాత్ర సమయంలో కొందరు ముస్లింలు ఎదురెళ్లి భక్తులకు మంచినీరు అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన సందర్భాలెన్నో ఉన్నాయి. అలా నగరంలో వినాయకచవితి జోష్ నెలకొంది. రోడ్ల నిండుగా విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఆ తరవాతే లడ్డూ వేలాలు మొదలయ్యాయి. బాలాపూర్, ఖైరతాబాద్ ప్రసిద్ధికెక్కాయి. ఇక గతంలోకి వెళితే... భాగ్యనగరంలో గణెశ్ ఉత్సవాలు తొలిసారిగా పాతబస్తీలోని శాలిబండ ప్రాంతంలో ప్రారంభ మయ్యాయి. కొందరు మరాఠాలు 1895లో గణెశ్ ఉత్సవాలను సామూహికంగా నిర్వహించడం ప్రారంభించారని చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది. 1895, మార్చి 27న శాలిబండలో ఉగాది పర్వదినం రోజున భారత గుణవర్ధక్ సంస్థను స్థాపించారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న మహారాష్ట్రీయులైన బాలచంద్ర దీక్షిత్, వక్రతుండ దీక్షిత్, నారాయణరావు పిల్‌ఖానె, లక్ష్మణరావు సదావర్తె, దాదాచారి కాలె తదితర మిత్ర బృందం సారధ్యంలో మరికొందరు స్థానిక కాయస్తులు, వ్యాపారవేత్తల సహకారంతో ఆ మరాఠా సంస్థను నెలకొల్పారు. అప్పటి నుంచి కులమతాలకతీతంగా అందరూ కలిసి గణపతి మండపాలను నెలకొల్పడం, తద్వారా రాజకీయ చర్చలు, స్వాతంత్య స్ఫూర్తిని యువతలో ప్రేరేపించే సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే క్రతువుకు శ్రీకారం జరిగింది. ఆ సంస్థ పాలకవర్గ సభ్యులు నేటికీ గణెశ్ నవరాత్రి వేడుకలను కొనసాగిస్తున్నారు. అప్పట్లో చెరువుల్లోని నల్లమట్టినే వినాయక ప్రతిమల తయారీకి వాడేవారు. చవితినాడు మట్టిగణపయ్యను ప్రతిష్ఠించి, తొమ్మిది రోజుల పాటు పూజ కార్యక్రమాలు నిర్వహించేవారు. సాయంత్రం వేళల్లో 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు జానపద నృత్యాలు, గీతాలాపన, భక్తి కీర్తనలు, భజన, పారాయణం, పద్య, ఇతిహాస నాటకాలు, సంగీత కచేరీ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు, ధనిక, పేద తేడా లేకుండా అందరూ ఆ కార్యక్రమాలు చూసేందుకు పెద్ద ఎత్తున మండపాల వైపు తరలి వచ్చేవారు. ఆ పూజా కార్యక్రమాలు, కళా ప్రదర్శనలే దేశ సమైక్యతకు స్ఫూర్తిగా నిలిచేది. అలాంటి పరిస్థితులలోనూ నిజాం ప్రభుత్వం నమ్మతించేలా గణపతి నవరాత్రులు నగరంలో జరగడం విశేషం. ప్రారంభంలో శాలిబండ నుంచి నగరంలో మరికొన్ని ప్రాంతాలకు గణెశ్ ఉత్సవాలు విస్తృతమయ్యాయి. తొమ్మిది రోజుల పాటూ రోజూ సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు చూసేందుకు కుటుంబంతో సహా వెళ్లేవాళ్లం. రెండు కళ్లు చాలవు అన్నంతగా సంబరాలు జరిగేవి. పదో రోజు తెల్లవారుజామున పిల్లలు, పెద్దలు అంతా కలిసి మట్టి గణపతిని ఊరేగింపుగా తీసుకెళ్లి మూసీలో నిమజ్జనం చేసేవాళ్లు. అలా మొదలైన ప్రస్థానం ఇప్పుడు ఊరూవాడా విస్తరించింది. ఛత్రపతి శివాజీ పరిపాలనా సమయంలోనే మరాఠా రాజ్యంలో వినాయక ఉత్సవాలు ప్రారంభం అయ్యాయని కొందరు చరిత్రకారులు అంటారు. వినాయకుడిని పీష్వాలు తమ కులదేవుడిగా ఆరాధిస్తారు. కనుక 17వ శతాబ్దంలో శివాజీ చేతుల మీదుగా గణపతి నవరాత్రులు ప్రారంభమయ్యాయని కొందరి అభిప్రాయం. ఆయన స్ఫూర్తి కొనసాగింపుగా లోకమాన్య తిలక్ శివాజీ ఉత్సవాలు, గణెశ్ ఉత్సవాలను ప్రారంభించారని చారిత్రక అధ్యయనకారులు చెబుతారు.

## నగరంలో పేదలకు డబుల్ ఇళ్లు

### -త్వరలోనే అందచేస్తామన్న మంత్రి తలసాని

హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): గ్రేటర్ పరిదిలో పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. దసరా కానుకగా 21 ప్రాంతాల్లో 4,358 ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాయని, వాటిని లబ్దిదారులకు అందజేస్తామన్నారు. నగరంలో 812 కోట్లతో 7,455 డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఇందులో ప్రారంభానికి 1144 ఇండ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. దసరా నాటికి మరో 3200 ఇండ్ల నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. హైదరాబాద్‌నగరంలో చేపట్టి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మంత్రి తలసాని తన కార్యాలయంలో హోంమంత్రి మహమూద్‌అలీతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పూర్తిగా ప్రభుత్వ నిధులతో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తున్నఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈసమావేశంలో హైదరాబాద్ కలెక్టర్ శ్వేతామహంతి, జీహెచ్ఎంసి కమిషనర్ లోకేశ్‌కుమార్, ఆర్డివో శ్రీనివాస్, హౌసింగ్ సీఈ సురేష్, వాటర్‌బోర్డు డైరెక్టర్ కృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు. డిసెంబర్ నాటికి అన్నిఇండ్ల నిర్మాణం పూర్తిచేయాలని అధికారులను మంత్రి తలసాని ఆదేశించారు.

## చరిత్రలో నేటినిజం

కం॥ చెలువమొగ "కథక్" సొత్తులు
కులుకుల సంధించినట్టి "గోపీ చందు"నే
పలు తెరగుల సంసకతులకు
బిలువబలె పొచ్చించినట్టి బిడుసగ నెంతున్ !!

(ఆగష్టు 22 "కథక్" గోపీచంద్ జయంతి..)

-రాధశ్రీ
సెల్: 9494481210

# గణేశ్ ఉత్సవ స్ఫూర్తితో కరోనాపై పోరు

నేటినిజం
శనివారం 22-8-2020

కరోనా పుణ్యమా అని గ్రామాలు మొదలు పట్టణాల వరకు గణపతి ఉత్సవాలపై తీవ్ర ప్రభావం పడింది. ఎక్కడా గణపతి సందడి కానరావడం లేదు. ప్రజలు కూడా మానసికంగా సిద్ధమయ్యారు. బహిరంగ ఉత్సవాలపై ఆంక్షలు ఉన్నా లేకున్నా ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధతో ఉన్నారు. అందుకే ఈ యేడు గణపతి ఇంటికే పరిమితం అవుతున్నాడు. మరోవైపు వీధుల్లో చందాల బెడద తగ్గింది. గల్లీల్లో మంటపాలు పెట్టాలన్న ఆలోచనలు లేవు. మట్టిగణపతులను పూజించాలని నిర్ణయించడం బాగా కానవస్తోంది. గణపతి ఉత్సవాల పేర దుబారా తగ్గినట్లు కానవస్తోంది. ఇదో రకంగా మంచికే అనుకోవాలి. కరోనాతో ప్రజలు కూడా ఆర్థికంగా చితికి పోయి ఉన్నారు. దుబారాకు ఎక్కడా అవకాశం లేదు. చందాలు అడిగినా కొన్నిచోట్ల నిర్మొహమాటంగా లేదన్న సమాధానం వస్తోంది. కరోనాతో చాలామంది తమ జీవితంలో కొత్త అనుభవాలను సంతరించుకుంటున్న వేళ వినాయక ఉత్సవాల పేరుతో ధూంధామ్‌లకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సామూహిక ఉత్సవాలతో కరోనా వ్యాప్తి తీవ్రం కానున్నందున ప్రజలంతా భౌతిక దూరంతో పండగలను జరుపుకోవడం మంచిది. ఇది ఎప్పటికైనా మంచిదే. ప్రభుత్వం ఆంక్షలు విధించడం కూడా ఆహ్వానించదగ్గ విషయమే. దీనిని ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందే. స్వాతంత్రోద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకుని వచ్చేందుకు వినాయక నవరాత్ర లను బాగా ఉపయోగించుకున్నారు. ప్రజలను భక్తిభావంతో ఏకం చేసి బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపించారు. ఇందులో భాగంగా ఇంటికే పరిమితమైన గణపతి పూజను నవరాత్రులుగా మలిచిన ఘనత లోకమాన్య బాలగంగాధర తిలక్‌కు దక్కింది. ఆనాడు ఉద్యమం కోసం ఉత్సవాల నిర్వహణ అవసరమయ్యింది. కానీ ఈనాడు..ప్రజల ఆరోగ్యం కోసం ఈ ఉత్సవాలను ఇంటికే పరిమితం చేసుకోవడం కూడా అవసరమే. ఈ యేడు కరోనా వ్యాక్సిన్ వచ్చి.. ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటే వచ్చే యేడు మరింత భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవచ్చు. నిజానికి ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వ నిర్బంధాన్ని ధిక్కరించేందుకు, దైవభక్తికి,దేశభక్తిని జోడించిన అపురూప సందర్భం గణపతి నవరాత్రులు. వలస పాలనలో వివక్షకు గురవుతున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయా లను పునరుద్ధరిం చేందుకు తొమ్మిది రోజుల వేడుక నిర్వహించాలన్న ఆలోచన చేయడం ఆనాడు అవసర మయ్యింది. జాతీయోద్యమంలో భాగంగా మహారాష్ట్ర పుణెలో 1893లో లోకమాన్య తిలక్ గణెశిశ్ నవరాత్రి ఉత్సవాలకు పిలుపునిచ్చారు. ఆ స్ఫూర్తి భాగ్యనగరానికీ వ్యాప్తి చెం ది ంది. ఆనాటి నుంచి ఇప్పటి వరకు గణపతి ఉత్సవాలు ఘనంగా సాగుతూ వచ్చాయి. కరోనా ఉధృతి నేపథ్యంలో ఇప్పుడూ అలాగే చేద్దామను కుంటే కుదరదు. దేశభక్తి, స్వాతంత్ర్య కాంక్షను సామాన్యుల్లో రగిలించేందుకు, గమ్యం తెలియని బాటసారిలా అయోమయంలో ఉన్న యువతను ఒక సామాజిక లక్ష్యం దిశగా నడిపించేందుకు, 127 ఏళ్ల క్రితం మహారాష్ట్రలోని పుణె కేంద్రంగా సర్వ జనైక్య గణెశిశ్ ఉత్సవాలకు లోకమాన్య బాలగంగాధర తిలక్ పిలుపునిచ్చారు. గణపతి నవరాత్రులను సామాజిక వేదికలుగా మలిచారు. ఆ జాతియోద్యమ స్ఫూర్తి దేశవ్యాప్తంగా వ్యాపించింది. స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించిన తిలక్ పిలుపుతో కొందరు భాగ్యనగరవాసులు ముందుకొచ్చారు. నగరంలో స్థిరపడిన కొందరు మహారాష్ట్రీయులు సామూహిక వినాయక పూజకు నాంది పలికారు. అలా హైదరాబాద్‌లోని గణపతి ఉత్సవాల శోభ ప్రారంభమయ్యింది. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తి అసవసరమే. కానీ ఉత్సవాల నిర్వహణకు కాదు. కారోనాను పారదోలేందుకు అంతా చైతన్యం కావాలి. ప్రజలను చైతన్యం చేయాలి. ఒకరికొకరు సాయంగా నిలవాలి. కరోనాపై ప్రజలను సమిష్టిగా పోరాటానికి సిద్ధం చేయాలి. భౌతిక దూరం పాటించడం..మాస్కులు ధరించడం..బలవర్ధక ఆహారం భుజించడం వంటివి అలవాటు కావాలి. ఇప్పటికే అలవాటు చేసుకున్న వీటిని నిరంతరాయంగా కొనసాగించాలి. ప్రకృతిని కాపాడుకునే పనులకు మాత్రమే పూనుకోవాలి. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మంనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ఈ యేటి నుంచి ప్రకృతి పరిరోణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయోగిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. మనర బాంధ్యాలను మరచిపోకుండా ముందుకు సాగుదాం.

## కరోనా నివారణకు చర్యలు

ఆసిఫాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ఇప్పటి వరకు 3,837 మంది నుంచి శాంపిల్స్ సేకరించి గాంధీకి పరీక్షల కోసం పంపించామన్నారు. ఇందులో 266 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ కాగా.. 3,509 మందికి నెగెటివ్ వచ్చినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 131 మంది కొవిడ్ అనుమానితులున్నారన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టాలని వైద్యాధికారిని ఆదేశించారు.

## పునరావాస కేంద్రాల్లో బాధితులకు భోజనాలు

### -సహాయక చర్యలు ముమ్మరం చేసిన అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): వరద ప్రమాదాల నివారణకు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు వరదనీటి ముంపుకు గురికాకుండా అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఎంవీ రెడ్డి అన్నారు. ముంపు ప్రాంతాల బాధితులకు కల్పించిన భోజన, తాగునీరు, రవాణా విషయాలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో సిబ్బంది ఉన్నప్పటికీ రోడ్లపైకి వరద నీరు రావడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాల్వలన్నీ ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని శుభ్రం చేయించి ఉంటే ఇలా జరిగేది కాదని మున్సిపల్ కమిషనర్‌పై సీరియస్ అయ్యారు. నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపే దిశగా నీటిని బయటకు పంపేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. గృహాలు మునగడం వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఆల్పాహారం, భోజన వసతి, తాగునీరు కల్పించాలన్నారు. వారికి మైక్‌ల ద్వారా నచ్చజెప్పి పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు నీరు నిలిచిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ విపత్కర సమయంలో ప్రజలు సహకరించాలని అన్నారు. ప్రభుత్వం వైద్య సిబ్బందికి అమలు చేసిన విధంగా సింగరేణి తమకు అలవెన్సులు అమలు చేయాలని ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది డీవైసీఎంఓ మేరికుమారికి వినతిపత్రం అందజేశారు.

## వినాయక విగ్రహాలను అడ్డుకున్న పోలీసులు

### -ఆందోళనకు దిగిన తయారీదారులు

జగిత్యాల,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): వినాయక విగ్రహాలను తీసుకెళ్లే వారిని పోలీసులు అడ్డుకుంటున్నారని కరీంనగర్- నిజమాబాద్ జాతీయ రహదారిపై విగ్రహ తయారీ కేంద్రాల నిర్వాహకులు, అందులో పని చేసే కార్మికులు రాస్తారోకోకు దిగారు.దీంతో పోలీసులకు, విగ్రహ తయారీ కేంద్రాల నిర్వహకులకు వాగ్వాదం జరిగింది. విషయం తెలుసుకున్న పలువురు బీజేపీ నాయకులు అక్కడికి చేరుకొని వారికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ మూడు ఫీట్ల ఎత్తుగల విగ్రహాలను మాత్రమే ఇక్కడి నుండి పంపుతున్నారని, అంత కన్నా ఎక్కువ ఎత్తుగల విగ్రహాలను ఆపివేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఇప్పటికే చాలా నష్టపోయామని..తయారీ చేసి బుకింగ్ అయిన వాటిని తీసుకెళ్లేందుకు వచ్చిన వారిని పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. ఇప్పటికే భారీగా పెట్టుబడులు పెట్టి దివాలా తీశామని చెబుతున్నారు.

## జోరువానలోనూ సడలని వృత్తి ధర్మం

### వాగులు దాటి గిరిజనుల సేవకు పరుగెత్తిన వైద్య బృందం

### ప్రజలకు చేరువగా ఉండాలంటూ ఎస్పీ పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): జిల్లాలోని చర్ల మండలంలో ఒకవైపు జోరుగా కురుస్తున్న వాన.. మరోవైపు ఉధృతంగా ప్రవహిస్తున్న కొండవాగులు...మండలకేంద్రంతో తెగిపోయిన సంబంధాలు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి మరి విధినిర్వహణకు నడుం బిగించారు వైద్య సిబ్బంది. మండలంలోని బట్టిగూడెం గ్రామంలో ప్రజలు జ్వరాలతో బాధపడుతున్న సమాచారం అందుకున్న సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మౌనిక తన సిబ్బందితో హుటాహుటిన అక్కడికి బయల్దేరింది. జోరును కురిస్తున్న వర్షంలో వాగులు దాటుకుంటూ బట్టిగూడెం గ్రామం చేరుకుని అక్కడ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 35 మందికి డాక్టర్ మౌనిక పరీక్షలు చేశారు. వీరిలో ఎక్కువ మంది జ్వరాలతో బాధపడుతున్నారు. వారికి చికిత్స చేసి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. వైద్యురాలి వెంట ఏఎన్ఎం రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ వరప్రసాద్ ఉన్నారు. ఇదిలావుంటే జిల్లాలో జరుగుతున్న వరద సహాయ చర్యల్లో పాల్గొనాల్సిందిగా కొత్తగూడెం ఎస్పీ సునీల్ దత్ పోలీసు సిబ్బందికి సూచించారు. పోలీసు అధికారులతో గురువారం ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. వరద ప్రభావానికి గురయ్యే ప్రాంతాల్లోని ప్రజలను ముందుగానే హెచ్చరించాల్సిందిగా సూచించారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని సహాయక చర్యల్లో పాల్గొనాల్సిందిగా పేర్కొన్నారు. బాధిత ప్రజలను సహాయ శిభిరాలకు తరలించాల్సిందిగా చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు పోలీసులు సహకరించాల్సిందిగా కోరారు.

## నటుడు దిలీప్ కుమార్ సోదరుడు అస్లాం ఖాన్ మృతి

ముంబై,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): ప్రముఖ బాలీవుడ్ నటుడు దిలీప్ కుమార్ సోదరుల్లో ఒకరైన అస్లాం ఖాన్ కన్ను మూశారు. కొద్ది రోజుల క్రితం దిలీప్ కుమార్ సోదరులు అస్లాంఖాన్, ఇషాన్ ఖాన్‌లు కరోనా బారిన పడడంతో వారు ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే శుక్రవారం తెల్లవారుజామున అస్లాం ఖాన్ కన్నుమూసారు. కరోనాతో పాటు బీపీ, షుగర్, గుండెజబ్బు తదితర సమస్యలు ఉండడంతో పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచారు. ఆయన మృతికి బాలీవుడ్ పరిశ్రమ నివాళులు అర్పించింది. ఇషాన్ ఖాన్ వయస్సు 90 ఏళ్ళు కాగా, అస్లం వయస్సు 88 సంవత్సరాలు. కరోనాతో పాటు ఇద్దరి రక్తంలో ఆక్సిజన్ స్థాయి తక్కువగా ఉందని, జ్వరం, దగ్గు వంటి లక్షణాలతో బాధపడుతున్నారని డాక్టర్లు ఇటీవల వెల్లడించారు. వెంటిలేటర్ సపోర్ట్ పై ఉంచి, అన్ని చికిత్సలూ అందిస్తున్నామని ఈ హాస్పటల్ వర్గాలు తెలిపాయి. అయితే వయసు పైబడటం, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉండటంతో పరిస్థితి విషమించి అస్లాం ఖాన్ చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు

# కరీంనగర్ జిల్లాలో జోరు వర్షాలతో జలకళ

### మత్తడి పోస్తున్న చెరువులు

కరీంనగర్,ఆగస్ట్21(నేటినిజం ప్రతినిధి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జోరుగా వర్షం కురుస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షం పడుతోంది. డతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలుజలకళను సంతరించుకున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమై పంట పొలాలు నీట మునిగాయి. పలుచోట్ల రోడ్లపై నుంచి వరద పొంగిపొర్లడంతో రోడ్లు దెబ్బతిన్నాయి. వర్షం, వరదలతో రైతన్నకు అపార నష్టం వాటిల్లింది. అధికారులు పంట నష్టాన్ని పరిశీలించి తగిన పరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

జిల్లాలోని చిగురుమామిడి మండలంలో అత్యధికంగా 12.5 సెంటీ మీటర్ల వర్షపాతంనమోదైంది. భారీ వర్షానికి చిగురుమామిడి మండలం ముదిమాణిక్యంలో పోచమ్మ చెరువు, సుందరగిరిలోని కోమటికుంట మత్తడి దూకుతున్నాయి. పంట పొలాలు నీట మునిగి రైతులు ఆందోళన చెందుతున్నారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పట్టణంలోని చిలుకవాగు, జంపన్న వాగు ఉధృతంగా ప్రవహించాయి. గంగోనికుంట, గుండ్ల చెరువు, మోడల్ చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయి. ఈ వర్షాలకు రంగనాయకులగుట్ట వద్ద వరద నీరు జంపన్నవాగు కల్వర్టుపై నుంచి పారుతుండడంతో ఓ÷-డడెరకాలనీ, వెల్మపల్లితోపాటు మరో ఆరు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వరుసగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజాప్రతినిధులు సూచించారు. వర్షానికి చెరువులు, కుంటలు, వాగులు, చెక్‌డ్యాంలు నిండి మత్తళ్లు దుంకుతున్నాయి. చాలా సంవత్సరాలుగా నిండని చెరువులు కూడా నిండి అలుగులు పారుతున్నాయి. వీణవంక పించెరువు పెద్ద కాలువ, రామకృష్ణాపూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

# భారీ వర్షాలతో పంటలకు తెగుళ్లు

### నిల్వ నీటిని తోడేయాలని అధికారుల సూచన

ఆదిలాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. పంటలు నీట మునగడంతో తెగుళ్ల భయం పట్టుకుంది. అయితే పంట పొలాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయాలని అధికారులు సూచించారు. ముసురుతో కూడిన వర్షాలు పడడంతో భూమిలోకి నీరు బాగా ఇంకింది. జిల్లాలో నల్లరేగడి నేలలు ఉండడం తో భూమిలో తేమశాతం గణనీయంగా పెరిగింది. సాగునీటి వనరుల్లోకి పుష్కలంగా నీరు చేరడంతో భూగర్భజలాలు ఉబికి వస్తున్నాయి. నిలకడగా పడిన వానలతో వరదలు రాకపోవడంతో పంటలకు ఎలాంటి నష్టం జరగలేదని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.

లోతట్టు పంట పొలాల్లో నిలిచిన నీరును రైతులు తొలగిస్తున్నారని, ఈ నీటితో ఎలాంటి నష్టం లేదని అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఎండ కాస్తుండడంతో పంటలు బాగా ఎదుగుతాయని, దిగుబడి కూడా చాలా వస్తుందని అధికారులు తెలిపారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలు పంటలకు ప్రయోజనం చేకూర్చుతాయ అధికారులు తెలుపుతున్నారు. అయితే పత్తి, సోయాబీన్‌కు తెగుళ్లు వ్యాపించే అవకాశాలున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని పంటల్లో నీరు నిలిచే అవకాశాలుండడంతో రైతులు ఆ నీటిని తొలగించాలి. తేమ శాతం అధికంగా ఉండడం తో తెగుళ్ల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఆసిఫాబాద్ జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నారని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. చెరువుల తెగిపోయిన చోట ఇసుక బస్తాలు వేసి తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. స్థానిక రైతుల సహకారంతో మత్తడి తెగిపోయిన చోట దాదాపు 200 ఇసుక సంచులు అడ్డుగా వేశారు. చెరువు మత్తడి తెగిందని తెలుసుకొని వెంటనే చెరువును సందర్శించడంతో పాటు మరమ్మతులు చేయించిన కలెక్టర్ నిర్ణయంపై ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వినాయక, మొహర్రం ఉత్సవాలకు అనుమతి లేదు

### ఇళ్లలోనే జరుపుకోవాలన్న పోలీసులు

ఆదిలాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తి దృష్ట్యా వినాయక ఉత్సవాలను ఇళ్లల్లోనే నిర్వహించుకోవాలని ప్రజలకు పోలీస్ అధికారులు సూచించారు. వినాయక ఉత్సవాల నిర్వహణపై ప్రజలు పరిస్థితులను గమనించి నడుచుకోవాలన్నారు. కొవిడ్ -19 నిబంధనల ప్రకారం గణెశిశ్ మండపాల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అనుమతి లేదని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. వినాయక చవితి, మొహర్రం పండుగలను ఇళ్లల్లోనే నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. వినాయక విగ్రహాలను ఇళ్లల్లోనే ప్రతిష్ఠించుకోవాలని సూచించారు. కరోనా వైరస్ వ్యాప్తి నియంత్రణలో భాగంగా మాస్కులు ధరిస్తూ, భౌతిక దూరం పాటించాలని సూచించారు. పలుచోట్ల గ్రామాభివృద్ధి కమిటీ, గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి లేదని తెలిపారు. ఇళ్లల్లోనే వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొవిడ్-19 నిబంధనలు పాటించాలని సూచించారు. మొహర్రం వేడుకలు కూడా ఈ సారి కొవిడ్-19 నిబంధనలు పాటిస్తూ నిర్వహించుకోవాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులు మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటించాలని, శానిటైజర్ వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## భారీ వర్షాలతో భారజల కర్మాగారం మూసివేత

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్21 (ఆర్ఎన్ఎ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గోదావరి మరోసారి ఉగ్రరూపం దాల్చుతోంది. వరద ప్రవాహం గోదావరికి నెమ్మదిగా వచ్చి చేరుతోంది. ఈ నేపథ్యంలో భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం 54.5 అడుగులకు చేరింది. భారీ వరదలతో అశ్వాపురం భారజల కర్మాగారం మూసివేశారు. భారజలం కేంద్రంలోని వివిధ భాగాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. భారజల ఎ÷-లాంటు చరిత్రలో భారీ వర్షాల కారణంగా తొలిసారి మూసివేశారు. పాల్వంచ కేటీపీఎస్ ఏడో దశ కర్మాగారాన్ని కూడా మూసివేశారు.

గోదావరి వరద పోటుతో ఏజెన్సీ మండలాలు అతలాకుతలమయ్యాయి. చర్ల, దుమ్ముగూడెం, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు మండలాల్లో లోతట్టు గ్రామాలు, ప్రాంతాలు జలమయం అయ్యాయి. అశ్వాపురం మండలంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. వాగులు పొంగడంతో 16 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

# మట్టి గణపతులను ప్రతిష్టిద్దాం : మంత్రి అల్లోల

నిర్మల్, ఆగష్టు 21: ప్రజలు స్వచ్ఛందంగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు.

శుక్రవారం నిర్మల్ పట్టణ ంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది ఒక లక్ష మట్టి గణపతులను అందజేస్తున్నామన్నారు.

పర్యావరణానికి హానీ కలగకుండా మట్టి గణపతిని పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలను కోరారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ఆ విఘ్నేశ్వరుడి ఆశీర్వాదాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అకాంక్షించారు. కరోనా మహమ్మారి నుంచి విముక్తి లభించి, అన్ని విఘ్నాలు తొలిగేలా చూడాలని ఆ గణనాథున్ని వేడుకున్నారు.

## శ్రీశైలం ఘటనపై విపక్షాల ఆందోళన

### బాధితులకు అత్యవసర వైద్యం అందించాలన్న బండి సంజయ్

### ప్రమాదంపై అనుమానాలున్నాయన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాదంపై విపక్షనేతలుదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఆరా తీసారు. ఈ ప్రమాదంలో కొందరు ఉద్యోగులు భూగర్భం లోనే చిక్కుకుపోవడం ఆందోళన కల్గిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఘటనలో గాయపడిన క్షతగాత్రులకు ప్రభుత్వం మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు.

ఈ ఘటనపై విచారణ జరిపించాలని సంజయ్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. రాష్ట్ర సాగునీరు, విద్యుత్ అవసరాలు తీర్చే శ్రీశైలం జలాశయం లాంటి సున్నితమైన, అత్యంత ప్రాధాన్యమైన ప్రాంతాల దగ్గర భద్రతను మరింత కట్టుదిట్టం చేయలన్నారు. శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాదంపై కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేశారు. శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో జరిగింది ప్రమాదమా? కుట్రా!? అని ప్రశ్నించారు. జగన్ జల దోపిడీకి కేసీఆర్ సహకరించి... విద్యుత్ ప్రాజెక్టులను చంపేసే కుట్ర జరుగుతోందని ముందే చెప్పామని... జరిగిన పరిణామం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. కుట్రను ప్రమాదం పేరుతో కప్పిపెట్టే ప్రయత్నం ఉందేమోనని అనిపిస్తోందని ఆరోపించారు. నిజానిజాలు తేలాలంటే సీబీఐ విచారణ జరిపించాలని ఎంపీ రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## పండగలను ఇంటికే పరిమితం చేద్దాం

### కరోనా నేపథ్యంలో నిబంధనలు పాటిద్దాం

### మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన మంత్రి గౌడ్

హైదరాబాద్,ఆగస్ట్20(ఆర్ఎన్ఎ): కరోనా నేపథ్యంలో నెలకొన్న పరిస్థితులకనుగుణంగా రంజాన్, గుడ్ ఫ్రైడ్రేలాంటి పండుగల మాదిరిగానే గణెశిష్ పండగను కూడా ఇంట్లోనే జరుపుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మాస్కులు, శానిటైజర్లు, భౌతిక దూరం పాటిస్తూ పండగను జరుపుకోవాలన్నారు. గురువారం ఎల్‌బి స్టేడియంలో ఎంపీ సంతోష్‌కుమార్ నిర్వహించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సౌజన్యంతో సాట్స్ ఛైర్మన్ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏకో ఫ్రెండ్లీ సీడ్‌గణెశిష్ మట్టి విగ్రహాలను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గల్లీ గల్లీలో గణెశిష్ విగ్రహాలను ప్రతిష్టించి అన్ని వయసుల వారు భక్తి శ్రద్ధలతో గణెశిష్ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కానీ కరోనా వ్యాప్తి నేపథ్యంలో ఈసంవత్సరం ఉత్సవాలను ఇంట్లోనే జరుపుకోవాలని అన్నారు. రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ తీసుకున్న గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటించి హరిత తెలంగాణకు తోడ్పడడం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో గుంపులుగుంపులుగా చేరకుండా భౌతిక దూరం పాటిస్తూ ఎవరికివారు జాగ్రత్త పడితే అదే పది మందికి ప్రాణదానం చేసినట్టని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస్‌రాజు,షూటర్ ఈసా సింగ్, బాక్సర్ నిఖత్‌జరీన్, కార్పొరేటర్లు మంతా సంతోష్‌గుప్తా, పరమేశ్వరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు ప్రత్యేక ఏర్పాట్లు

### -కరోనా నేపథ్యంలో సీట్లలో మార్పులు

హైదరాబాద్,ఆగస్ట్20(ఆర్ఎన్ఎ): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో శాసనసభ, మండలి సమావేశ మందిరాలను స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి,

# గణేశాయ నమ:

శుక్లాంబర ధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే

హిందువుల పండుగలలో ముఖ్యమైనది వినాయకచవితి ఒకటి. ఇది ప్రతి సం,, బాద్రపద మాసము శుద్ధ చవితి నాడు జరుపుకుంటారు. హిందూ సంప్రదాయంలో వినాయకుడు సకల దేవతాగణములకు అధిపతి . అన్ని ఆటంకాలు తొలగించు వాడు కనుక విఘ్నేశ్వరుడు అని కూడా అంటారు. అన్నికార్యములకూ, పూజలకూ ప్రథమముగా పూజింపవలసినవాడు గణేశుడు . హిందూ సంప్రదాయములో శైవములోను, వైష్ణవములోను, అన్ని ప్రాంతములలో, అన్ని ఆచారములలో వినాయకుని ప్రార్థన, పూజ సర్వసాధారణంగా ఉంటుంది . తెలుగువారి పండుగలలో వినాయకచవితి ముఖ్యమైన పండుగ. పంచాయతనపూజా విధానంలో వినాయకుని పూజకూడా ఒకటి వినాయకుడు, శివుడు, శక్తి, విష్ణువు, సూర్యుడు – వీరి పూజా సంప్రదాయాలను పంచాయతన విధానములు అంటారు. వినాయకుడు శివపార్వతుల పెద్దకొడుకు, కుమారస్వామి వారి రెండవ కొడుకు. వినాయకుని ఆకారం హిందూమతంలో విశిష్టమైనది. ప్రతము, యజ్ఞము, పరీక్షలు ఇల్లు కట్టడం వంటి ఆరంభంలో వినాయకుడిని స్తుతించే లేదా పూజించే ఆనవాయితీ ఉంది . వినాయకుని జననం గూర్చి సర్వసాధారణమైన కథ చాలా మందికి తెలిసే ఉంటుంది... గజాసురుడు అనే రాక్షసుడు శివభక్తుడు. శివున్ని తన శరీరములో దాచుకొన్నాడు. కాని విష్ణువుకు ఇచ్చిన మాట ప్రకారం, తన శిరస్సును లోకపూజ్యము చేయమని కోరి, మరణించాడు. కైలాసములో శివుని రాకకు ఎదురు చూసే పార్వతి పిండితో ఒక బాలుని బొమ్మ చేసి, ప్రాణము పోసింది. తను స్నానమునకు పోవునపుడు ఆ బాలుని వాకిలివద్ద కాపలాగా ఉంచింది. ఆ బాలుడు ద్వారము దగ్గర శివున్ని లోపలకు వెళ్ళనీయకుండా అడ్డుకొన్నాడు. కోపించిన శివుడు బాలుని తల నరికేశాడు. విషయము తెలిసికొన్న పార్వతి హతాశురాలైంది. ఎలాగైనా తన బిడ్డకు ప్రాణం పోయమని శివున్ని వేడుకుంది. అప్పుడు శివుడు గజాసురుని శిరస్సును తెప్పించి అమర్చి తన కొడుకును తిరిగి బ్రతికించాడు. గణాధిపతి స్థానానికి శివుడు పెట్టిన పోటీలో వినాయకుడు నెగ్గి గణాధిపతి అయ్యాడు. అప్పటినుండి ఎప్పుడు ఏ శుభకార్యం చేసినా ముందుగా గణపతిని పూజించడం మొదలుపెట్టారు. వినాయకచవితి నాడు ప్రాత:కాలముననే లేచి కాలకృత్యాలు తీర్చుకొని, కొత్తబట్టలు ధరించి అనేక పిండి వంటలు చేసి ముఖ్యంగా లడ్డూలు వంటి నైవేద్యాలు సమర్పిస్తారు. తెలుగువారు పానకము, వడపప్పు, ఉండ్రాళ్ళు, పాలతేలికలు, కుడుములు వంటి పదార్థాలు నివేదన చేస్తారు. ఎర్ర చందనం పూస్తారు. గరిక, మారేడు వంటి పత్రులను పూజలో వాడుతారు. వినాయకుని మందిరం వద్ద జిల్లేడు చెట్టు ఉండడం కూడా సాధారణంగా చూడవచ్చును. దేవున్ని మనసులో ప్రతిష్టించుకొని భక్తితో పూజిస్తే జ్ఞానము, సిరి సంపదలు, ముక్తి లభిస్తాయి . అందుకు ఏ రూపమైనా ఫర్వాలేదు. కానీ నేడు మనం చేస్తున్నదేమిటి? స్వాతంత్ర్య పోరాట సమయంలో దేశ ప్రజలను ఐక్యం చేయడానికి బాల గంగాధర్ తిలక్ ముంబయిలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరిపించారు. మరి ఇప్పుడు మనం జరిపే ఉత్సవాల ద్వారా మంచే జరుగుతుందా ? అనర్థదాయకమైన కాలుష్యం పెరుగుతుంది అని చెప్పవచ్చు. కృత్రిమ రంగులు, కాలుష్య పూరిత పదార్థాలతో వినాయకుని విగ్రహాలు పెట్టుకొని వాటిని నిమజ్జనం చేసినప్పుడు కలిగే కాలుష్యం మనకు ఆరోగ్యానికి ప్రతిబంధకం అవుతుంది. కావున మట్టితో

చేసిన విగ్రహాలను, సహజ పూలను, ఆకులను మొ,, వాటిని ఉపయోగించి ఐకమత్యంతో, భక్తితో కులమత బేధం వదిలి పూజలు చేసి ఆ భగవంతుని అనుగ్రహం పొందుదాము. వీధి వీధికి పెట్టే వినాయక విగ్రహాలు మానవులలో నైతికత పెంచి, ఆధ్యాత్మిక విలువలు నింపి, మానవత్వ విలువలు ప్రజ్వరిల్ల చేసి, సమాజములో జరుగుతున్న చెడును పారద్రోలాలి. ఏదో తొమ్మిది రోజులు ప్రసాదాలు పెట్టి కలిసికట్టుగా పూజలు చేసి తర్వాత ఎవరి దారిలో వారు ఉండడం కాదు. ఆ సోదరబంధం కలకాలం నిలవాలి. పరోపకార గుణాలు వెల్లివిరియాలి. సహకార భావాలు తాండవించాలి. " మానవసేవే మాధవ సేవ అన్నట్లు" అనాధలను, ఆర్తులను ఆదరించాలి. దయ, కరుణ, సహృద్భావాలతో సమాజ అభ్యున్నతికి పాటుపడాలి. ఇది ప్రతి సం,, అనగా ఎప్పటికీ గుర్తు పెట్టుకోవాల్సింది. కానీ ఈ సంవత్సరం అనగా 2020 సం,, లో వచ్చే వినాయకచవితి ఎప్పటిలాగా అందరూ కలిసి చేసుకోదగినది కాదు. అనగా పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నాయి కనుక మనమంతా ఎవరింట్లో వారే ఉండి భక్తిప్రపత్తులతో ఆ గణేషుని పూజించుకోవాలి. అంతేగాదు ఈసారి బయట దొరికే వినాయకుని విగ్రహాలు కూడా కొనడం మంచిది కాదు. మహమ్మారి ఎక్కడ నుండి కబళిస్తుందో ఊహించలేని ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి విగ్రహాలు కూడా కొనకపోవడం మంచిది. బంకమట్టి కనుక అందుబాటులో ఉంటే దానితో వినాయకుని విగ్రహాలు మనమే చేసుకుని పూజిద్దాం. లేదంటే పవిత్రమైన పసుపుతో గణేషుని రూపం చేసుకొని మనసారా ప్రార్థించుకోవటం ఉత్తమం. ఆరోగ్యమే ప్రధానం కనుక ఈ ఒక్క సం,, ఈ విధంగా ప్రత్యామ్నాయం చూసుకున్నయెడల మనకొక్కరికే కాదు మన కుటుంబానికి , చుట్టూ ఉన్న వారికి, ఈ సమాజానికి, మన దేశానికి మేలు చేసినవారమవుతాము. సమకాలీన పరిస్థితులకు తగ్గట్లు సమాజసంక్షేమానికి పాటుపడటం కూడా దేశభక్తి అనిపించుకుంటుంది. ఇది ఆధ్యాత్మిక విషయం కనుక పెద్దలకు, వృద్ధులకు ఈ విషయంపై బాలలు, విద్యార్థులు, కవులు, రచయితలు, పత్రికాధికారులు చక్కని అవగాహన కల్పించి కరోనా నుండి ప్రజలను కాపాడి భక్తికి దగ్గర చేయాలి. ఆనాడు దేశ స్వాతంత్ర్యము కొరకు ప్రజలను ఏకం చేయటానికి "లోకమాన్య బాలగంగాధర్ తిలక్" వినాయక ఉత్సవాలు ప్రారంభిస్తే నేడు ప్రజలను కలవకుండా వినాయక ఉత్సవాలను ఖండించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది. ఇది బాధాకరమైనదే కానీ తప్పదు. ఒక మంచి జరగటానికి ఒక్కోసారి కఠినంగా ప్రవర్తించాల్సి వస్తుంది కదా. అలాంటిదే ఇది కూడా. ఈ విషయంలో ఎవ్వరూ విమర్శ చేయరాదు, అపోహపడి నిరుత్సాహపడరాదు. ప్రజలను ఉత్సవాలకు దూరంగా ఉంచి మహమ్మారికి బలి కావద్దనే సదుద్దేశ్యంతో చేసే మంచిపనికి అందరూ సానుకూలంగా స్పందించాలి. బహిరంగ ఉత్సవాలకు దూరంగా ఉండమని కోరుతున్నాము కానీ భక్తికి దూరంగా ఉండమని కోరటం లేదు. మనసులో ఆ విఘ్నేశ్వరుని స్మరిస్తూ కుటుంబంతో హాయిగా వినాయకచవితిని జరుపుకుందాం.

–మూర్తి శ్రీదేవి
8790560365

# ప్రకృతితో ముడిపడ్డ వినాయక పూజ

## పూలు, పత్రి అంతా ప్రకృతిమయం

హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు..

అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరంలోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది.

వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి.

# పర్యావరణ పరమార్థం మన ఆచారం

## మట్టి వినాయక పూజలో శాస్త్రీయత

హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మంనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్లీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయక చవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడుకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది. ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. వినాయక మండపాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలి. పెద్ద పెద్ద మండపాల వద్ద భారీ పరిమాణం కలిగిన ఆడియో సిస్టమ్లను పెట్టి శబ్ద కాలుష్యం కలిగించకుండా చూడాలి. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణానాన్ని దెబ్బతీయవద్దని సూచిస్తున్నారు.

# భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి

## నవరాత్రి ఉత్సవాల పరమార్థమే వేరు

విజయవాడ,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): ఏ పండగ రోజు లేని భక్తి శ్రద్ధలు వినయక చవితి రోజు ప్రదర్శిస్తారు. వినాయకుడికి కోపం రావద్దన్న స్నేహ చిన్నతనం నుంచే మన పెద్దలు అలవాటు చేశారు. అందుకేవినాయకచతుర్థి రోజు అందరూ ప్రాతఃకాలానే లేచి అభ్యంగన స్నానమాచరించి పట్టుబట్టలు లేదా శుభ్రమైన వస్త్రాలు ధరించి వినాయక పూజకు సిద్ధం అవుతారు. ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి రోజు మనం వినాయకచవితి పండుగని జరుపుకుంటాము. గణపతిని పూజించకుండా ఎలాంటి శుభ కార్యమూ తలపెట్టం. ఎందుకంటే, ఆయన కృపాకటాక్షాలతో సకల కార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని శాస్త్రవచనం. భాద్రపదమాసంలో వానలు పడుతూ, ఎక్కడికక్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. గుంటల్లో నీళ్ళు నిలిచి సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో వినాయకునికి ఔషధ గుణాలున్న పత్రితో పూజ చేయడంవల్ల ఇంట్లో వాతావరణం బాగుండి, సూక్ష్మ క్రిములను నశింపజేస్తుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల పేరుతో తొమ్మిది రోజులు పూజ చేయడం ఆనవాయితీ. ఈ తొమ్మిది రోజులు యథావిధిగా వ్రతం చేసే ఆచారం ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో ఉంది. కొన్నిచోట్ల రానురాను మరుగున పడుతోంది. కొందరు పూజ ముగిసిన తర్వాత వినాయకుని విగ్రహాన్ని తొలగించినప్పటికీ పత్రిని మాత్రం కనీసం తొమ్మిది రోజులు ఇంట్లోనే ఉంచి తర్వాత నదిలో నిమజ్జనం చేస్తారు. అంటే, పదిరోజులపాటు మనం ఔషధ గుణాలున్న పత్రి నుండి వచ్చే గాలిని పీలుస్తాం. తొమ్మిది రోజుల తర్వాత సమీపంలోని నదిలోనో, చెరువులోనో నిమజ్జనం చేయడం వల్ల కూడా లాభమే చేకూరుతుంది. పత్రిలోని ఔషధ గుణాలలో కొన్నయినా ఆ నీటిలో చేరతాయి. ఆ రకంగా అవి నీటిలోని క్రిములను నశింపజేస్తాయి. ఆ నీటిని తాగినప్పుడు అనారోగ్యాలు కలగవు. తొమ్మిదిరోజులు జరిపే పూజ వల్ల ఆరోగ్యపరంగా సత్ఫలితం కలుగుతుందని నమ్మటం మూఢనమ్మకం కాదు! శాస్త్రీయంగా ఇది నిజమే. వినాయక వ్రతం ఆచారం వెనుక ఉన్న ఆయుర్వేద పరమైన కారణం ఇది. వినాయకుని ఆరాధనలో ఆధ్యాత్మిక రహస్యాలు ఎన్నో ఉన్నాయని చెప్పేందుకు ఓ గొప్ప ఉదాహరణ ఆయన అవతారాలు. ముద్గల పురాణం ప్రకారం వినాయకుడు ఎనిమిది అవతారాలను ధరించాడు. వక్రతుండుడు; ఏకదంతుడు; మహోదరుడు; లంబోదరుడు; గజాననుడు; . వికటుడు; విఘ్నరాజు; . ధూమ్ర పర్ణుడు. ఈ పూజా సామాగ్రినంతా సిద్ధం చేసుకొని, మండపాన్ని ఏర్పరచి మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఆవాహన చేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారు. స్వామికి ఇష్టమైన కుడుములు, అపూపములు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పాయసం, పానకం, వడపప్పు మొదలైన నైవేద్యాలు సమర్పించి, వ్రతకథను చదువుకొని, కథాక్షతలని శిరస్సున ధరించి, బ్రాహ్మణులను సత్కరించి, ఆనందంతో అందరు కలసి ప్రసాదాలని స్వీకరించి, గణేశిశ భజనలతో, కీర్తనలతో, పురాణశ్రవణంతో ఆయన మీదే మనసు లగ్నం చేసి, ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండగను జరుపుకుంటాము. వినాయక చవితి సందర్భంగా ఈ పండుగ ప్రాధాన్యతను, వినాయకుని విశిష్టతను ఏటా ఆచరిస్తుంటాం.

# బోసిపోయిన ఖైరతాబాద్ గణేశుడు

## భారీ విగ్రహం స్థానే చిన్న గణపతి

హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): వినాయకచవితి అనగానే ఖైరతాబాద్ గణెశుడే గుర్తుకు వస్తాడు. ఈసారి కూడా ఖైరతాబాద్ వినాయకుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాడు. అయితే భారీ గణపతి బదులు పరిమితంగా 12 అడుగుల గణపతిని ప్రతిష్టిస్తున్నారు. ఏటా హైదరాబాద్లో ఎటు చూసినా వినాయకచవితి సందడే కనిపించేది. వినాయకచవితి అంటేనే బోలెడంత జోష్ ఉండేది. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. గల్లీ గల్లీలోనూ ఎక్కడ చూసినా గణపయ్య పేరే వినిపించేది. కానీ కరోనా కారణంగా ఆ సందడి లేకుండా పోయింది. బొజ్జ గణపయ్య పూజలకు ఘనంగా బదులు మామూలుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. హైదరాబాద్లో వినాయకచవితి పండగ ప్రత్యేకతే వేరు. విగ్రహం ప్రతిష్టాపన దగ్గర నుంచీ నిమజ్జనం వరకూ అంతా భక్తి భావంతో ఉప్పొంగిపోతారు. ఘనంగా జరుపుకునేందుకు ఆరాటప డతారు. తమకు తోచిన విధంగా విగ్రాహాలు ప్రతిష్టించేందుకు ఆసక్తి చూపిస్తారు. రెండు, మూడు వారాల క్రితం నుంచే వినాయకచవితి ఉత్సవాల కోసం ఏర్పాట్లు మొదలెడతారు. ఈసారి కూడా గణెశిష్ పండుగ కోసం ఉత్సాహంగా ఏర్పాట్లు చేసుకున్నా... బహిరంగంగా చేయడానికి ఆంక్షలు అడ్డం వచ్చాయి. ముఖ్యంగా ఖైరతాబాద్ గణెశిష్ ప్రత్యేకాకర్షణ. ప్రతి ఏడాది విశేష అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చే ఖైరతాబాద్ గణపతి ఈసారి చిన్నబోయాడు. కరోనాతో ఎవరు కూడా తనను దర్శించుకోవడానికి వీల్లేదన్నట్లుగా ఉన్నాడు. వినాయకుడిని పూజిస్తే లోకకల్యాణం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని నమ్మకం.

## మోపిదేవి కారుకు ప్రమాదం: తప్పని ముప్పు

విశాఖపట్నం,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురైంది. అయితే ఎంపీ మోపిదేవితో పాటు ఆయన కుటుంబ సభ్యులకు తృటిలో ప్రమాదం తప్పింది. విశాఖ జిల్లా కసింకోట మండలం తాళ్లపాలెం వద్ద మోపిదేవి వెళ్తున్న కాన్వాయ్లో ముందు వెళ్తున్న వాహనం సడన్ బ్రేక్ వేయడంతో కార్లు ఢీకొన్నాయి. అదే సమయంలో వెనకనే వచ్చిన డిప్యూటీ సీఎం పుష్పశ్రీ వాణి వాహనంలో ఎంపీ మోపిదేవి, ఆయన కుటుంబసభ్యులు విశాఖ బయల్దేరి వెళ్లారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తొలి పూజకు అర్హుడు వినాయకుడి

## అనేకచోట్ల ప్రత్యేక ఆలయాలు
## ముంబై సిద్ధి వినాయకుడి ఆలయం ప్రత్యేకం

చిత్తూరు/ముంబై,ఆగస్ట్21 (ఆర్ఎన్ఎ):వినాయకుడు విఘ్నాలను తొలగిస్తాడు కనుక ఆయనకే తొలిపూజ చేయడ ఆచారంగా వస్తోంది. విఘ్నేశ్వరుడు ప్రమథగణాలకు అధిపతి గనుక గణపతి అంటారు. అనేక పేర్లతో అలరారు తున్న గణనాథుడికి ప్రపంచ్యాప్తంగా పూజలు నిర్వహించడం హైందవ సంప్రదాయంలో భాగంగా మారింది. వినాయకుడికి ఎన్నో నామాలు ఉన్నట్లే, ఎన్నో రూపాలు కూడా ఉన్నాయి. వినాయకుడి కథ, వినాయక చవితి పూజావిధానం దాదాపు అందరికీ తెలిసినదే. వివిధ రూపాల్లో కొలువువుదీరే వినాయకుడికి ప్రత్యేక ఆలయాలు కూడా ఉన్నాయి. వరసిద్ధి వినాయక ఆలయం చిత్తూరు జిల్లా కాణిపాకం గ్రామంలో ఉంది. వరసిద్ధి వినాయకుడు ఇక్కడ స్వయంభువుగా వెలిశాడు. ఈ ఆలయంలో వినాయకుని విగ్రహం నేటికీ బావిలోనే కనిపిస్తుంది. ఈ ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు తమకు ఇష్టమైన పదార్థాన్ని స్వామివారికి వదిలిపెడితే కోరికలు తీరుతాయని నమ్మకం. అలాగే, కాణిపాకం వినాయకుడు సత్య ప్రమాణాల వినాయకుడిగా కూడా ప్రసిద్ధుడు. ఇక్కడ వినాయకుని ఎదుట ప్రమాణం చేసిన వారు సత్యమే పలకాలని, అసత్యం పలికిన వారికి అనర్థాలు తప్పవని కూడా భక్తులు నమ్ముతారు. సికింద్రాబాద్లో గణెశిశ్ ఆలయం ప్రసిద్ధి చెందింది. హైదరాబాద్లో అలా నాలుగైదు ఆలయాలు ప్రత్యేకంగా ఉన్నాయి. ఇకపోతే మహారాష్ట్రలోని ముంబైలో వరసిద్ధి వినాయకుడు కూడా బాగా ప్రసిద్ధి. ఇక్కడ వ్యాపారవేత్తలు తమారాధ్య దైవంగా కొలుస్తారు. కేరళలోని మధుర మహాగణపతి ఆలయం ఒకప్పుడు శివాలయం. పరమశివుడు మదరనాథేశ్వరునిగా ఇక్కడ వెలశాడు. స్వయంభువుగా వెలసిన శివలింగానికి తుళురాజులు ఆలయం నిర్మించారు. మదరు అనే వృద్ధురాలు ఈ శివలింగాన్ని కనుగొనడంతో ఆమె పేరిట ఇక్కడి శివుడు మదరనాథేశ్వరునిగా ప్రసిద్ధి పొందాడని ప్రతీతి. మైసూరు రాజ్యాన్ని పరిపాలించిన టిప్పు సుల్తాను చాలా ఆలయాలపై దాడులు చేసినట్లుగానే ఈ ఆలయంపైనా దాడి చేయడానికి వచ్చాడని చెబుతారు.

మూషిక వాహనుడైన వినాయకుడు నెమలి వాహనంపై కనిపించే అరుదైన ఆలయం ఇది. అందుకే ఇక్కడ వెలసిన వినాయకుడు మయూరేశ్వరుడిగా ప్రసిద్ధి చెందాడు. స్థానికులు 'మోరేశ్వర్' అని కూడా అంటారు. మయూరేశ్వరుడు వెలసినందున ఈ క్షేత్రానికి 'మోర్గాంవ్' అనే పేరు వచ్చింది. ఇది మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఉంది.మహారాష్ట్రలో ప్రాచీన వినాయక క్షేత్రాలు ఎనిమిది ఉన్నాయి. వీటిని అష్ట వినాయక క్షేత్రాలని అంటారు. అష్ట వినాయక క్షేత్రాలకు తీర్థయాత్రగా వెళ్లేవారు మోర్గాంవ్లోని మయూరేశ్వరుడి దర్శనంతో యాత్రను ప్రారంభించడం ఆనవాయితీ. ఇకపోతే రాజస్థాన్లోని రణ్థాంబోర్ కోటలో ఉన్న ఈ ఆలయంలోని వినాయకుడిని 'ప్రథమ గణెశిశ' అని కూడా అంటారు. దేశంలో ఇదే మొట్టమొదటి వినాయక ఆలయంగా భావిస్తారు. ఈ ఆలయంలో వెలసిన త్రినేత్ర గణెశిశ విగ్రహం దాదాపు ఆరున్నర వేల ఏళ్ల కిందటిదని అంచనా. రుక్మిణీ కృష్ణుల వివాహం జరిగినప్పుడు వారు తొలి ఆహ్వాన పత్రికను ఇక్కడి ప్రథమ గణెశిశునికే పంపారని స్థలపురాణ కథనం. అప్పట్లో రణ్థాంబోర్ కోటపై అల్లాఉద్దీన్ ఖల్జీ దాడి చేశాడు. మధ్యప్రదశ్లోని పురాతన నగరమైన ఉజ్జయినిలో వెలసిన గణపతి ఆలయం ఇది. శైవక్షేత్రంగా, శక్తిపీఠంగా పేరుపొందిన ఉజ్జయినిలో వెలసిన ఈ గణపతి భక్తుల చింతలను తీర్చుతాడని, అందుకే ఇక్కడి గణపతిని చింతాహరణ గణపతి అని, చింతామణి గణపతి అని కూడా అంటారు. ఈ ఆలయంలోని గణపతి స్వయంభువుగా వెలిశాడు. వృద్ధి, సిద్ధి సమేతంగా భక్తులకు దర్శనమిస్తాడు. ఉజ్జయినిలోని మహాకాలేశ్వరుడిని, మహాకాళిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు మహాకాళేశ్వర ఆలయానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతామన్ గణపతి ఆలయాన్ని కూడా తప్పనిసరిగా దర్శించుకుంటారు. పాండిచ్చేరిలో ఉన్న గణెశిశాలయం కూడా బాగా ప్రసిద్ధి చెందిందినదే.

# ప్లాస్టిక్ నిషేధంపై ఉద్యమం రావాలి

## గణేశ్ ఉత్సవాలతోనే ఇది ప్రారంభం కావాలి
## ప్రజలకు పర్యావరణవేత్తల పిలుపు

హైదరాబాద్,జూలై12(ఆర్ఎన్ఎ): వినాయక చవితి ఉత్సవాలను పర్యావరణ హితంగా జరుపుకోవాలని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారు. కరోనాతో జాగ్రత్తలు పాటిస్తున్న మనం ఈ యేటి నుంచి ప్లాస్టిక్ రహితంగా ఉత్సవాలను జరుపుకోవాలన్న ప్రతిన తీసుకుంటే మన భూమిని మనం కాపాడుకుంటామని అంటున్నారు. స్వచ్ఛభారత్ అమలు చేస్తున్నా గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగంపై నిసేధం అమలు కాకపోవడంతో తీవ్ర కాలుష్యం ఏర్పడుతోంది. అయితే ఇటీవలి కరోనా ఎఫెక్ట్తో ప్రపంచం మొత్తంగా లాక్డౌన్ పాటించడంతో కాలుష్యం తగ్గింది. పర్యావరణ హితంగా ప్లాస్టిక్ వాడకమూ తగ్గింది. దీనిని కొనసాగించేలా గణెశిశ్ ఉత్సవాలను ఇంటినుంచే జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను జార విడుస్తున్న కారణంగా భూమిలో అవి కరగక కాలుష్యం ఏర్పడుతోంది. భూమిలో అది చేరి వాతావరణ కాలుష్యాన్నిపెంచుతోంది. కేన్సర్ వ్యాధి వ్యాప్తికి, వాతావరణం కాలుష్యానికి కారణమౌతున్న ప్లాస్టిక్పై ప్రభుత్వం నిషేధం విధించింది. భూసారాన్ని దెబ్బతీస్తున్న పాలిథిన్ వినియోగాన్ని తగ్గించాలని కోరుతున్నా అధికారులు క్షేత్రస్థాయిలో వాటి వినియోగాన్ని నియంత్రించలేక పోతున్నారు. ఇందుకు ఉద్యమ తరహా మార్పు అవసరమని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడుతున్నారు. గ్రామాల పరిధిలో ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. దీనికితోడు చెత్త శుద్ధి లోపించడంతో ప్రధాన రహదారుల్లో దుర్వాసన వెదజల్లుతోంది. పెళ్లిళ్లు, పండుగలు, పార్టీల్లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లను వినియోగిస్తున్నారు. వినియోగం అనంతరం రహదారులు, ఖాళీ ప్రదేశాల్లో గుట్టలుగా పడేసి చేతులు దులుపుకుంటున్నారు. వాతావరణాన్ని కలుషితం చేసి మన ప్రాణాలను హరిస్తున్నాయన్న విషయం గుర్తించేకపోతున్నాం. గుట్టలు గుట్టలుగా పడిఉన్న ఎ÷–లాస్టిక్ వ్యర్థాలను ఆహారంగా భావించి తింటున్న పశువులు, జంతువులు మృత్యువాత పడుతున్నాయి. ప

# వెట్టి చాకిరిని భారత్ నుండి తరిమేద్దాం

**(23 ఆగష్టు 'అంతర్జాతీయ బానిసత్వ వ్యాపార మనన మరియు దాని నిర్మూలన దినం' సందర్భంగా)**

మనిషిని మనిషిగా చూడడం మానవత్వం. మనిషిని జంతువులా పరిగణించడం రాక్షసత్వం. బానిసత్వం విశ్వ మానవాళిని పట్టి పీడిస్తున్న అమానవీయ దురాచారం. ప్రపంచవ్యాప్తంగా బానిసత్వం అనాదిగా వస్తున్నది. కాలానుగుణంగా బానిసత్వ రూపాలు మారుతున్నాయి. ప్రపంచ దేశాలన్ని బానిసత్వాన్ని రద్దు చేసే చట్టాలు ఎన్ని తెచ్చినా, ఈ రాక్షస అనాచారం తగ్గడం లేదు. చట్టాల్లో లొసుగు వెతికి పేదల శ్రమ దోపిడితో వారి బతుకులను బుగ్గిపాలు చేస్తూనే ఉన్నారు. ఆర్థిక అసమానతల అగాధాల నడుమ బానిసత్వ ఆలోచనలు పుట్టుకొస్తాయి. శాస్త్రసాంకేతిక వికాసంతో పాటు బానిసత్వం లేదా వెట్టి చాకిరిలోనూ పెను మార్పులు వచ్చాయి. శారీరక, మానసిక స్వేచ్ఛ లేకుండా యజమాని బెదిరింపులకు భయపడి గొడ్డు చాకిరి చేస్తూ పశువుల కన్న హీనంగా బతుకుటను బానిసత్వం లేదా వెట్టి చాకిరి అంటారని'ప్రపంచ బానిసత్వ సూచిక (గ్రోబల్ స్లేవరీ ఇండెక్స్)' నిర్వచించింది. ఒక మనిషి శ్రమ ఫలితాన్ని మరొకరు అనుభవించడం, సుఖ పడడం, శ్రమ దోపిడి చేయడం అమానవీయం. శ్రమ జీవికి కష్టాలు మిగిల్చి బానిసలుగా మార్చడం, వారికి అంతులేని వ్యధలకు గురిచేయడం అత్యంత విచారకరం. దీనిని గుర్తించిన అంతర్జాతీయ సమాజం (ముఖ్యంగ యునెస్కో నేతృత్వంలో) ఏటా 23 ఆగష్టు రోజున 'అంతర్జాతీయ బానిసత్వ వ్యాపార మనన మరియు దాని నిర్మూలన దినం' జరుపుకోవడం 1998 నుండి ఆనవాయితీగా వస్తున్నది. 23 ఆగష్టు 1791 రోజు హైతీ నగరంలో జరిగిన బానిసత్వ వ్యతిరేక నిరసనల వల్ల బానిసత్వ వ్యాపారం నిర్మూలనకు అడుగులు పడ్డాయి. దీనికి గుర్తుగా 23 ఆగస్టును 'అంతర్జాతీయ బానిసత్వ వ్యాపార మనన మరియు దాని నిర్మూలన దినం'గా పాటించటం జరుగుతోంది.

ఆస్ట్రేలియాకు చెందిన 'వాక్ ఫ్రీ ఫౌండేషన్' నిర్వహించిన సర్వే ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 167 దేశాలలో దాదాపు 4.58 కోట్ల ప్రజలు బానిసలుగా జీవిస్తున్నారని, వీరిలో అత్యధికంగా 1.80 కోట్ల బానిసలు ( దేశ జనాభాలో 1.4 శాతం) భారతదేశంలోనే బతుకుతున్నారని తేలింది. దీనికి తోడుగా ఇండియాలో 27 కోట్ల మంది అల్పాదాయ వర్గాలు (దినసరి సంపాదన 120/- కన్న తక్కువ) ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 24.9 మిలియన్ల నిర్బంధ కార్మికులు (ఫోర్స్డ్ లేబర్), 16 మిలియన్ల గృహ దాస్యం చేసేవారు, 4.8 మిలియన్ల లైంగిక దోపిడీదారులు, 15.4 మిలియన్ల బలవంతపు పెళ్లిళ్లు చేసుకున్న వారు ఉన్నారని అంచనా వేశారు. బానిసత్వానికి విశ్వ కేంద్రంగా భారత్ నిలవడం మనందరికి సిగ్గు చేటు. అవిద్య, అధిక జనాభా, పేదరికం లాంటి సమస్యలు బానిసత్వానికి ఊపిరి పోయడం జరుగుతోంది. రోజులో ఒక్క పూట కూడా పూర్తి భోజనం లభించక, చాలా చాలని వసతులతో దుర్భర బతుకులను అనుభవిస్తున్న వారు నేడు కూడా మన మధ్య కనిపిస్తూనే ఉన్నారు.

చట్ట నిషేధం ఉన్నప్పటికి భారతదేశానికి 'ఆధునిక బానిసత్వం' శాపంగా మారింది. ప్రపంచీకరణ నేపథ్యంలో గత ఏడు దశాబ్దాలుగా స్వతంత్ర భారతంలో చట్టాలు ఉన్నోడికి చుట్టాలుగా మారడంతో ఆధునిక బానిసత్వం వేగంగా విస్తరించడం జరుగుతూనే ఉంది. ఇటుక బట్టీల్లో మాడిపోయే వారు, గనుల్లో వెట్టి చాకిరి, బలవంతపు పెళ్లిళ్లు మరియు వ్యభిచారం, సాయుధ దళాల్లో చిన్నారులను బలవంతంగా చేర్చుకోవడం, స్త్రీలు- పిల్లల అక్రమ రవాణా, అప్పు తీర్చలేకపోవడం లాంటివి ఆధునిక బానిసత్వాలకు దారులు వేస్తున్నాయి. భవన నిర్మాణ రంగం, మత్స్య పరిశ్రమ, ఇతర పరిశ్రమలు, వ్యవసాయం లాంటి రంగాల్లో పిల్లలను కూడా వదలకుండా ఆధునిక బానిసత్వంలో ముంచడం జరుగుతోంది. ఇంట్లో అంట్లు తోమడం, బట్టలు ఉతకడం, లైంగిక దోపిడీ చేయడం, నిస్సహాయులను బెదిరించి వారి రక్తాన్ని పీల్చడం, శ్రమ దోపిడి చేయడం మరియు దాస్య పోకడలు కూడా ఆధునిక బానిసత్వంలోకే వస్తాయి. చిన్న పిల్లలతో వెట్టి చాకిరి చేయించడం, భిక్షాటన, నేరాలకు పురికొల్పడం, వారి సంపాదనను లాక్కోవడం, బాలికలను వ్యభిచార వృత్తిలోకి దించి సొమ్ము చేసుకోవడం లాంటి అనేక అకృత్యాలు నేటికి జరగడం అవమానకరం. 1833లో బ్రిటష్ పాలకులు తమ అదీనంలో ఉన్న భారత్ లాంటి దేశాల్లో బానిసత్వాన్ని నిషేధిస్తూ చట్టాలు చేశారు. ఈ చట్టాలలోని లొసుగులను ఆసరాగా చేసుకొని బానిసల చేత వెట్టి చాకిరి చేయించుకున్నప్పటికి, బానిసత్వ నిషేధ చట్టాలు చేయడం హర్షించదగ్గ పరిణామంగానే చెప్పవచ్చు. భారతదేశ స్వాతంత్ర్యానంతరం నెలకొని ఉన్న సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి, వెట్టి చాకిరిని సమూలంగా అరికట్టేందుకు, మానవ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు పలు చట్టాలను అమలు చేస్తున్నారు. అమాయక నిరుపేదలను అక్రమ రవాణా చేస్తూ బానిసత్వ నరకకూపంలోకి లాగడం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో రుణపాశం (డెట్ స్లేవరీ), వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో బానిసలుగా మగ్గుతునే ఉన్నారు. బాల కార్మిక మరియు అసంఘటిత కార్మిక వ్యవస్థలలో వెట్టి చాకిరి సమస్య వికృతరూపం దాల్చటం నేటికి జరుగుతోంది.

ప్రపంచ జనాభా-బానిసత్వ ప్రాతిపదికన తయారు చేసిన జాబితాలో భారత్‌తో పాటు చైనా, పాకిస్తాన్, బంగ్లదేశ్, నైజీరియా, ఇథియోపియా, రష్యా, థాయ్‌లాండ్, కాంగో, మయన్మార్ లాంటి దేశాలలో బానిసత్వం ఎక్కువగా ఉందని అంచనా వేశారు. ప్రపంచ బానిసల్లో 76 శాతం మంది ఈ పది దేశాల్లోనే ఉన్నారని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా బానిసల జనాభాలో ప్రథమ స్థానం (ప్రపంచ బానిసలలో దాదాపు సగం) మరియు జనాభా-బానిసత్వ నిష్పత్తిపరంగా 4వ స్థానంలో భారతదేశం ఉండడం అవమానకరం. బ్రిటన్, న్యూజిలాండ్, ఐర్లాండ్, స్విట్జర్లాండ్, స్వీడన్, నార్వే లాంటి సంపన్న తేశాల్లో కూడా బానిసత్వం కొంత ఉంది. మన దేశంలో వెట్టి చాకిరి నిషేధ చట్టాలు ఉన్నప్పటికి పిల్లలు, మహిళలు, ముఖ్యంగా దళితులు అధిక సంఖ్యలో ఇటుక బట్టీలు, క్వారీలు, మిల్లులు, ఆటోమొబైల్స్, కార్ఖానాలలో బానిసలుగా బతుకుతున్నారు. అగ్గి పెట్టెల తయారీ, మందు గుండు సామాగ్రీ తయారీ, పట్టు పరిశ్రమ, ప్రింజన్ ఫామింగ్, మైనింగ్, వ్యవసాయ తదితర రంగాల్లో బాలల బతుకులు మసిబారి పోతున్నాయి. యజమాని వద్ద రుణం తీసుకొన్న కారణంగా జీవితాంతం వెట్టి చాకిరిలోకి బలవంతంగా నెట్టబడిన వారు ఎక్కువగా ఉంటారు.

బానిసత్వ కారణాలుగా అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు ప్రధానమైనవిగా చెప్పవచ్చు. వీటికి తోడుగా కుల వ్యవస్థ, కిడ్నాపులు, పిల్లల విక్రయం, బలవంతపు పెళ్లిళ్లు, పిల్లల మరియు బాలికల అక్రమ రవాణా, ఉపాధికి వలసలు, రుణభారం వంటివి కూడా బానిసత్వానికి కారణం అవుతున్నాయి. పెట్టుబడిదారి విధానం, భూమి లేకపోవడం, యజమానుల దోపిడీ మనస్తత్వం, వ్యవస్థీకృత లోపాలు, చిత్తశుద్ధి లోపించిన ప్రభుత్వ యంత్రాంగం, చట్టాల అమలులో వైఫల్యం, చట్టాల పట్ల అవగాహన లేక పోవడం లాంటివి వెట్టి చాకిరిని పెంచి పోషిస్తున్నాయి. వెట్టి చాకిరి నివారణకు చట్టాలను అమలు చేయడం, బానిసత్వం నుంచి స్వేచ్ఛను కల్పించడం, వెట్టి రుణాలను రద్దు చేయడం, అన్ని స్థాయిల్లో విజిలెన్స్ కమిటీలను నియమించడం, చట్టాలను ఉల్లంఘించిన వారికి శిక్షలు విధించడం, వెట్టి విముక్తులకు ఉపాధి కల్పించడం, కనీస వేతన చట్టం అమలు, వెట్టి కార్మికులకు గృహాలు కేటాయించడం లాంటి అనేక చర్యలు తీసుకోవాలి. పేదలకు కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డలతో పాటుగా విద్య మరియు వైద్యాలను ఉచితంగా కల్పించడం ప్రభుత్వాల బాధ్యతగా గుర్తించాలి. ప్రభుత్వ పథకాల అమలులో లోసుగులను తొలగించాలి. వెట్టి చాకిరిని నిర్మూలించడానికి దీర్ఘకాలిక వ్యూహాలు అమలు చేస్తూ, మనిషిని మనిషిగా చూసే మంచి రోజుల కోసం వేయి కళ్ళతో వేచిచూద్దాం.

**- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి**
99497 00037

# కళ్యాణలక్ష్మితో పేదింటి పిల్లలకు భరోసా

**నిరుపేదల సంతోషమే సీఎం కేసీఆర్ లక్ష్యం: మంత్రి గంగుల**

కరీంనగర్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): కళ్యాణ లక్ష్మితో పేదలకు ఆసరా దక్కుతోందని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. పేదింట్లో ఆడపిల్లకు దీంతో భరోసా దక్కిందన్నారు. రాష్ట్రంలోని నిరుపేదల సంతోషమే సీఎం కేసీఆర్ లక్ష్యమని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ లో లబ్ధిదారులకు కళ్యాణాలక్ష్మి చెక్కులను గణేశ్‌ష్ మట్టి ప్రతిమలను అందజేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో 176 మంది లబ్ధిదారులకు రూ. 1 కోటి 72 లక్షల విలువ గల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఆడబిడ్డ పెళ్లికి కల్యాణలక్ష్మి కింద రూ. లక్ష నగదు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. తెలంగాణలోని ఆడబిడ్డలందరికీ సీఎం కేసీఆర్ మేనమామ లాగా మారిండన్నారు. నిరుపేదల సంతోషమే సీఎం కేసీఆర్ లక్ష్యం అని తెలిపారు. రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమాతో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. పెన్షన్లతో వృద్ధుల ఆత్మగౌరవాన్ని సీఎం కేసీఆర్ నిలబెట్టారని కొనియాడారు. కరోనా నేపథ్యంలో ఈ ఏడాది ప్రభుత్వ సూచనల మేరకు ఇండ్లలోనే వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. కాలుష్య నియంత్రణకు మట్టి విగ్రహాలనే పూజించాల్సిందిగా కోరారు.నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల వాతావరణం, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. వినాయక చవితిని కొన్ని పార్టీలు రాజకీయం చేస్తున్నాయన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేస్తే నియంత్రణలో ఉన్న కరోనా మళ్లీ విజృంభించే ప్రమాదం ఉందన్నారు.

కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు పాల్గొని మట్టి గణపతులను పంపిణీ చేశారు.

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పాలిట వరంగా మారిందని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గంలో అనారోగ్యంతో పలు దవాఖానల్లో చికిత్స పొందిన పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. లబ్ధిదారులకి ఎమ్మెల్యే 15 లక్షల 8 వేల 500 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.

కాగజ్ నగర్ మండలంలో 8, కాగజ్ నగర్ టౌన్ లో 20, సిర్పూర్ మండలంలో 4, కౌటాల మండలంలో 3, చింతలమానెపల్లి మండలంలో 3, బెజ్జూర్ మండలంలో 7, పెంచికల్పేట్ మండలంలో 3, దహెగాం మండలంలో ఏడుగురు లబ్ధిదారులకు కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. సీఎం కేసీఆర్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు మంచి సేవలు అందించాలి

**వారికి ప్రభుత్వం పరంగా అన్ని విధాలా అండ**
**ఎరువుల కొరత రాకుండా చూడాలి**
**సహకార మార్కెటింగ్ కార్యాలయానికి ప్రారంభోత్సవం**
**పబ్లిక్ టాయ్‌లెట్‌లను ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు**

సంగారెడ్డి,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): డీసీఎంఎస్ ద్వారా రైతులకు మంచి సేవలు అందించాలని మంత్రి హరీశ్ రావు సూచించారు. అన్నదాతలకు ఎరువుల కొరత లేకుండా చూడాలని, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌కు సూచించారు. జిల్లా కేంద్రంలో జిల్లా సహకార మార్కెటింగ్ కార్యాలయాన్ని మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులకు అండగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. వారికి వ్యవసాయం పండగలా చేస్తోందన్నారు. అంతకు ముందు పట్టణంలో పబ్లిక్ టాయిలెట్స్ ను మంత్రి ప్రారంభించారు. కలెక్టరేట్‌లో మున్సిపాలిటీకి అందించే మొబైల్ టాయిలెట్ బస్సులను మంత్రి ప్రారంభించారు. సంగారెడ్డి జిల్లాలో ఆరు మొబైల్ టాయిలెట్లను ప్రారంభించామని మంత్రి హరీష్‌రావు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా జిల్లాలో మొదటి సారిగా టాయిలెట్లను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షన్ నామ్స్ ప్రకారం ప్రతీ వెయ్యి జనాభాకు ఒక టాయిలెట్ ఉండాలని.. ఈ లెక్క ప్రకారం సంగారెడ్డి జిల్లాలో 346 టాయిలెట్లు ఉండాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో 45 రోజులుగా మున్సిపల్ మంత్రి కేటీఆర్‌తో కలిసి జిల్లాలోని పురపాలక సంఘాలపై సమీక్షించామని చెప్పారు. కేటీఆర్‌తో జరిగిన రివ్యూలో భాగంగా ప్రతి వెయ్యి మందికి ఒక టాయిలెట్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలియజేశారు. ప్రతి మునిసిపాలిటీ పరిధిలో ముఖ్యంగా మొబైల్ టాయిలెట్లుండాలని నిర్ణయించామని అన్నారు. ఆలయాల్లో ఉత్సవాలు, ప్రతి వారం జరిగే సంతలో టాయిలెట్లు లేక మహిళలు ఇబ్బంది పడుతున్నారని... ఇలాంటి చోట్ల ఈ మొబైల్ టాయిలెట్లను పెడతామని అన్నారు. మొబైల్ టాయిలెట్లు మహిళలకు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసీ పాత బస్సులను తీసుకుని జిల్లాలో ఆరు మున్సిపాల్టీలకు ఒక్కో బస్సును కేటాయించామని.... ప్రతి బస్సులో ఇండియన్, వెస్టన్ మోడల్లో రెండు టాయిలెట్లుంటాయని.. అవి పూర్తిగా మహిళలు మాత్రమే ఉపయోగించుకునేలా ఏర్పాటు చేశామని చెప్పారు. గతంలో జిల్లాలో 115 పబ్లిక్ టాయిలెట్లుండేవని... నెల రోజుల్లో మరో 231 కొత్త టాయిలెట్లను నిర్మించి మొత్తం 346 టాయిలెట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. పబ్లిక్ టాయిలెట్లలో మహిళలకు 50 శాతం కేటాయించామన్నారు. వర్షా కాలం, చలి కాలంలో బయటి వచ్చే మహిళలు టాయిలెట్లు లేక ఇబ్బంది పడేవారని.. ఇప్పుడు ఆ ఇబ్బంది లేకుండా చేశామని తెలిపారు. పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పద్ధతిలో టాయిలెట్ల మెయింటెనెన్స్ ఉంటుందని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తదితరులు ఉన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా అందోల్ - జోగిపేట మున్సిపల్ పరిధిలోని అందోల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద 2 కోట్ల నిధులతో నిర్మించే టౌన్ హాల్‌కు మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేశారు. అనంతరం 380 మంది లబ్దిదారులకు రూ.4 కోట్ల240 లక్షల కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఈ ఒక్క నెలలోనే రూ.400 కోట్లు చెల్లింపులు జరిగాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రూ.7400 కోట్లు చెల్లింపులు జరిగాయని తెలిపారు. అందోల్‌లో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న 320 డబుల్ బెడ్ రూమ్‌లను లబ్దిదారులకు అందిస్తామని మంత్రి హరీష్‌రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎంపీ బి.బి పాటిల్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హన్మంత్ రావు పాల్గొన్నారు.

*1.సంగారెడ్డిలో జిల్లా కేంద్రంలో జిల్లా సహకార మార్కెటింగ్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు*

# ఆన్‌లైన్‌తో పేద విద్యార్థులకు నష్టం

**అందరికీ ఒకే విద్య అమలు కావాలి**
**స్కూళ్లను పటిష్టం చేస్తేనే వారికి న్యాయం**
**విద్యారంగానికి కేటాయింపులు పెరగాలి**

హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో అందరికీ ఒకే రకమైన విద్య అందజేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ డిమాండ్ చేస్తోంది. ఆన్‌లైన్ విద్యా విధానంలో పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వారికి ఆన్‌లైన్ విద్య అందుబాటులోకి వచ్చేలా కార్యాచరణ చేయాలన్నారు. పాఠశాలల్లోనే తగు సౌకర్యాలు కల్పిస్తే తప్ప పేదలు కరోనా సంక్షోభాన్ని తట్టుకోలేరని అన్నారు. స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్‌లు, డిజిటల్ టీవీలు లేని వారికి ఆన్‌లైన్ ద్వారా విద్యను ఎలా అందిస్తారని అన్నారు. వచ్చే నెలలో స్కూళ్లు ప్రారంభించే లోగా ముందుగా స్కూళ్లను సన్నద్ధం చేయాలని అన్నారు. కరోనా నిబంధనల మేరకు ఏర్పాట్లు చేస్తే తప్ప గ్రామీణ పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకుని రాలేమన్నారు. ఇకపోతే ప్రైవేటు వర్సిటీలకు అనుమతినివ్వకుండా ప్రభుత్వ వర్సిటీలను బలోపేతంచేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యకు కనీసం 20 శాతం నిధులు కూడా కేటాయించాలన్నారు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాలతో నష్టమే తప్ప లాభంలేదన్నారు. ప్రైవేట్ రంగంలో ఇటీవల పలు యూనివర్సిటీలకు అనుమతి ఇవ్వడం ఉన్నత విద్యారంగానికి గొడ్డలి పెట్టు వంటిదని అన్నారు. రెండు దశాబ్దాలుగా వర్సిటీల్లో నియామకాల్లేవన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యవస్థను నియంత్రించకుంటే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం అసాధ్యమన్నారు. పాలకవర్గాలు ప్రసార మాధ్యమాలను గుప్పిట్లో ఉంచుకుని తమ అభిప్రాయాలను, నిర్ణయాలను ప్రజలపై బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయడం సరికాదని విద్యావేత్తలు అన్నారు. పేద, ధనిక తేడా లేకుండ అందరికీ సమాన విద్య కోసం కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన కేజీ టు పీజీ ఉచిత విద్య హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఇంగ్లిషు మీడియానికే తల్లిదండ్రులు జై కొడుతుండటం.. ప్రైవేటు ఉద్యోగావకాశాల్లోనూ గణనీయ ప్రాధాన్యం ఉండటంతో రాష్ట్రంలో ఇంగ్లిషు మీడియం విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. దీంతో తెలుగు మీడియం విద్యార్థులు తగ్గిపోతున్నారు. అందుకే గల్లీగల్లీకి ఇంగ్లీష్ మీడియం స్కూళ్లు పెరగుతున్నాయి. దీంతో ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థుల సంఖ్యతగ్గుతోంది. కెజి టూ పిజి విద్యకు సిఎం కెసిఆర్ ప్రణాళిక రచించినా అది కార్యరూపం దాల్చకపోవడంతో ప్రైవేట్ స్కూళ్ల హవా కొనసాగుతోంది. ఇంగ్లీష్‌కు ఆదరణ అన్నది పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థుల సంఖ్యను విశ్లేషిస్తే స్పష్టమవుతోంది. మోడల్ స్కూళ్లలో సీట్లు పెరగటం, కొత్త స్కూళ్లకు అనుమతులు రావడంతో ఇంగ్లిషు మీడియం విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది.

# కరోనాతో మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు

**కుటంబానికి కోటి చెక్కును అందించిన సిఎం కేజ్రీవాల్**

న్యూఢిల్లీ,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ ఇవాళ పారిశుద్ధ కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయల చెక్‌ను బహూకరించారు. పారిశుద్ధ్య కాకుడు రాజు ఇటీవల కరోనా వైరస్‌తో మరణించాడు. కార్మికుడ రాజును ఢిల్లీ సర్కార్ ఫ్రంట్‌లైన్ యోధుడిగా గుర్తించింది. బారా హిందూ రావు హాస్పిటల్‌లో రాజు విధులు నిర్వర్తించాడు. రాజు ఇంటికి వెళ్లిన సీఎం కేజీవ్రాల్.. అతని కుటుంబసభ్యులకు కోటి రూపాయల చెక్ ను అందజేశారు. ఈ నేపథ్యంలో ఆయన ట్విట్టర్‌లో స్పందిస్తూ.. కరోనా వారియర్లపై గర్వంగా ఉందన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి సఫాయి కార్మికుడు ప్రజలకు సేవ చేసినట్లు సీఎం కేజీ తెలిపారు. సఫాయి యోధుడి ఇంటికి వెళ్లి కోటి చెక్ అందజేసినట్లు చెప్పారు. ఈ సాయంతో అతని కుటుంబానికి కొంత ఊరట లభిస్తుందని ఆశిస్తున్నట్లు కేజీ తెలిపారు.

# విషమంగానే గాయకుడు బాలు ఆరోగ్యం

**ఎక్మో సపోర్ట్‌ను అమర్చినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడి**

చెన్నై,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ):ప్రముఖ గాయకుడు, గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆరోగ్య పరిస్థితిలో మార్పు లేదని చికిత్స పొందుతున్న ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. కరోనా సోకి తమిళనాడులోని ఎంజిఎం ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఆయన ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తోంది. ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది. గురువారం వరకూ వెంటిలేటర్ సపోర్ట్ పై ఉన్న ఆయనకు తాజాగా ఎక్మో సపోర్ట్ ను కూడా అమర్చినట్లు హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ అనురాధా భాస్కరన్ తెలిపారు.

ఆయనకు చికిత్స అందించే విషయమై విదేశీ వైద్య నిపుణుల సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఆయనకు గుండె పోటు కూడా వచ్చే ప్రమాదం ఉండడంతో.. ఎక్మో మద్దతును అందించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.. ఆసుపత్రి కి చేరిన మొదట్లో.. సాధారణంగా చికిత్సను అందించారు. ఆ తరువాత ఆయనను ఐసియుకు మార్చారు. ఆ తరువాత ఈసీఎంఓ సపోర్టుతో చికిత్సను చేసారు.. నిరంతరం గమనిస్తూనే ఉన్నారు. ఆయన ఆరోగ్యం మెరుగు పడుతోందని, చికిత్సకు స్పందిస్తున్నారని కూడా వార్తలు వచ్చాయి. అయితే.. రాను రాను కరోనా ఆయన శరీరం లో కరోనా ఉధృతి పెరుగుతోంది.

శ్వాస తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతుండడంతో ఆయనకు వెంటిలేటర్ ను అమర్చారు. ప్రస్తుతం అది కూడా సరిపోవడం లేదు.. ఈ నేపథ్యంలో ఎక్మో వ్యవస్థతో చికిత్స అందించాల్సి వస్తోంది. ప్రస్తుతం ఆయన స్పృహలో లేరు.. ఆయనకి చికిత్స జరుగుతోంది అని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. దీనితో అభిమానుల్లో ఆందోళన పెరిగింది. ఆయన త్వరగా కోలుకుని తిరిగి ఇంటికి రావాలని పలువురు ప్రముఖులు, అభిమానులు కోరుకుంటున్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేదాజ్ఞలు కొనసాగింపు

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి**

కరీంనగర్, ఆగష్టు 21 (నేటినిజం ప్రతినిధి): సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను సెప్టెంబర్ 03వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

మద్యం సేవించి మద్యం ప్రియులు వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుడటం అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించింది. మద్యంప్రియుల ఆగడాలకు కళ్ళెం వేయడంతోపాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డిజెలపై నిషేధాజ్ఞలు పొడగింపు

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో డిజె సౌండ్‌ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను సెప్టెంబర్ 03వరకు పొడగించడం జరిగిందని పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్దులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలుగకుండా శబ్దకాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్‌ల వినియోగంపై నిషేదాజ్ఞలు విధించడం జరిగిందని పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డిజె సౌండ్‌లను వినియోగిస్తున్న విషయం విదితమే. వివిధ కార్యక్రమాల నిర్వాహణకు మైక్‌సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఎసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఏ ఏ ప్ర